తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 28 డిసెంబర్ 2024 | పేజీలు-17

## దళిత వాడాలో పరిశుభ్రత కనుమరుగు..





# మగ్గుతున్న బాల్యం

బడికి వెళ్ళవలసిన చిన్నారుల చేతులకు మట్టి బురద

పుట్టగొడుగుల్ల వెలసిన బట్టీలు..

కన్నెత్తైనా చూడని అధికారులు..

కలప అక్రమ రవాణాకు అడ్డు ఏది...

యాదేచ్చగా కలప అక్రమ రవాణా..

పట్టించుకోని అటవీశాఖ అధికారులు..



**చౌడాపూర్ మండల్ ( ప్రజా జ్యోతి) డిసెంబర్ 27 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కిష్టం పల్లి తండాలో కిషన్ నాయక్ అక్రమంగా ఇటు కాబట్టి దంద జోరుగా కొనసాగిస్తున్నారు. బడికెళ్లాల్సిన బాలల జీవితం ఇటుక బట్టీల్లోనే మగ్గిపోతోంది. పలక,బలపం,పెన్ను,పుస్తకం పట్టుకుని చదువుకోవల్సిన ఆ చిన్నారులు మట్టి కలుపుతూ ఇటుకలు తయారు - మిగతా2లో



## వర్చువల్ విధానంలో నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్

- అసలు అల్లు అర్జున్ ఈ రోజు స్వయంగా కోర్టు ముందు హాజరవుతారు
- శాంతి భద్రతల నేపథ్యంలో వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరపు న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు
- వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన న్యాయస్థానం వర్చువల్ విధానంలో హాజరయ్యేందుకు అనుమతి



హైదరాబాద్

సంధ్య థియేటర్ ఘటనలో పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ శుక్రవారం నాంపల్లి కోర్టుకు వర్చువల్‌లో విధానంలో హాజరవుతారు. అసలు అల్లు అర్జున్ ఈ రోజు స్వయంగా కోర్టు ముందు హాజరవుతారని అనుకున్నారు. అయితే శాంతి భద్రతల నేపథ్యంలో వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరపు న్యాయ వాదులు కోర్టును అభ్యర్థించారు. వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన న్యాయస్థానం వర్చువల్ విధానంలో హాజరయ్యేందుకు అనుమతి ఇచ్చింది. దీంతో కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. కాగా అల్లు అర్జున్‌కు న్యాయస్థానం విధించిన - మిగతా3లో

### మన్మోహన్ సింగ్ మృతి

## దేశానికి తీరని లోటు

దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో తెచ్చిన ఆర్థిక వెత్త

ఘనంగా నివాళులర్పించిన పరిగి కాంగ్రెస్ నాయకులు



# మగ్గుతున్న బాల్యం...

-మొదటిపేజీ తరువాయి

చేస్తూ కాలం వెల్లదీస్తున్నారు.బడి మానేసిన పిల్లల కోసం ఓ వైపున'కస్తూరి భా' పాఠశాలలు తెరిచి,మరోవైపున 'మన ఊరు మన బడి' వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా బాలలు కార్మికులుగానే మిగిలిపోతున్నారు.చౌడాపూర్ మండల పరిధిలోనీ కిష్టంపల్లి తండాలో ఓ ఇటుకల తయారీ కేంద్రంలో బాల కార్మికులు పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.బాల కార్మిక చట్టాలు పకడ్బందీగా ఉన్నా వాటిని అమలు చేసేందుకు ముందుకు వచ్చే వారు లేకపోవడంతో బట్టీల యజమానులు నిబంధనలను తుంగలో తొక్కి దర్జాగా చిన్నారులతో పనులు చేయించుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.బట్టీల్లో పని చేసే కార్మికుల కుటుంబాల పిల్లలకు విద్యనందించేందుకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసి విద్యాబోధన చేయాలన్న నిబంధనలు ఉన్నాయి.వారికి విద్యనందించేందుకు ఇటుక బట్టీల నిర్వాహకులు ముందుకు రాకపోగా వారిచే పనులు చేయించుకుంటూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి.వేకువ జామున 5 గంటల నుండి రాత్రి వరకు వాళ్లతో పనులు చేయిస్తూ బాలల హక్కులను కాలరాస్తున్నారని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. చిన్నారులతో అయితే తక్కువ జీతంతో పని ఎక్కువ చేయించుకోవచ్చన్న స్వార్థం వల్లే ఇక్కడి బట్టిలో ఈ పరిస్థితి తయారైందన్న వాదనలు వినిపిస్తున్నారు.బట్టీల్లో కార్మిక చట్టాలు అమలవుతున్న తీరుపై తరచూ తనిఖీలు చేయాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుండడం విస్మయానికి గురి చేస్తోంది.ఒక్క మండల కేంద్రంలోనే కాకుండా బట్టీలు నిర్వహిస్తున్న ప్రతి చోట కూడా దాదాపుగా ఇదే పరిస్థితి తయారైంది.కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాల్సిన యంత్రాంగం బట్టీల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని,కనీసం ఇక్కడ పనిచేస్తున్న బాల కార్మికులకు విముక్తి కలిగించయినా వారికి విద్యాభ్యాసం అందించే విధంగా చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## వర్చువల్ విధానంలో నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్

-మొదటిపేజీ తరువాయి

14 రోజుల రిమాండ్ ఈరోజుతో పూర్తి కాగా.. వ్యక్తిగతంగా విచారణకు ఆయన హాజరుకావాల్సి ఉంది. ఇదే కేసులో అల్లు అర్జున్‌కు హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ రోజు నాంపల్లి కోర్టులో అల్లు అర్జున్ హాజరై హైకోర్టు బెయిల్ మంజూరు చేసినట్లు ఆయన తెలపాల్సి ఉంది. సెక్యూరిటీ సమస్య కారణంగా ఆయన వర్చువల్‌లో విధానంలో హాజరవుతారు.. కాగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఈనెల 13వ తేదీ (శుక్రవారం) అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్ నటించిన పుష్ప -2 సినిమా చూసేందుకు వచ్చి అక్కడ జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతిచెందిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. సంధ్యా థియేటర్ యజమానితోపాటు మేనేజర్‌ను అరెస్టు చేశారు. సరైన భద్రతా చర్యలు చేపట్టని సెక్యూరిటీ మేనేజర్‌ను కూడా అరెస్టు చేశారు. ముగ్గురిని అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీసులు రిమాండ్‌కు పంపించారు. ఈ ఘటనపై పోలీసులు సంచలన విషయాలు మీడియా ముందుకు తెచ్చిన విషయం తెలిసిందే.

నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం

పుష్ప–2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో నిందితుడు, సినీ హీరో అల్లు అర్జున్‌కు తెలంగాణ హైకోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ ప్రసాదించింది. ఈ కేసులో ఆయన అరెస్టయి జైలుకు వెళ్లిన కొద్ది గంటల్లోనే బెయిలు లభించింది. అలాగే ఈ ఘటనలో అరెస్టు అయిన ముగ్గురికి బెయిల్ ఇచ్చింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట సంఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. హత్య చేసే ఉద్దేశంతో దాడి చేయడం, ఉద్దేశ పూర్వకంగా పదునైన ఆయుధాలతో దాడి చేయడం వంటి సెక్షన్లు ప్రస్తుత కేసుకు వర్తించవని హైకోర్టు పేర్కొంది. నిర్లక్ష్యం వల్ల మరణం జరిగిందనుకున్నా ఆ నేరానికి పడే గరిష్ఠ శిక్ష ఐదేళ్లే కాబట్టి బెయిల్‌కు పిటిషనర్ అల్లు అర్జున్ అర్హుడని పేర్కొంది. ఏడేళ్లలోపు జైలుశిక్ష పడే కేసుల్లో అరెస్ట్ అవసరం లేదు కాబట్టి.. ఇది బెయిలబుల్ కేసేనని జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం పేర్కొంది.

## ప్రజావాణి లో 154 అర్జీలు

### సెలవు దినం అయినా కొనసాగిన ప్రజావాణి

హైదరాబాద్ : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్లో శుక్రవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 154 అర్జీలు అందాయి. ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, అర్జీలపై ఎండార్స్ మెంట్ చేసి చిన్నారెడ్డి, దివ్య సమస్యలను పరిష్కరించారు.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సెలవు దినంగా ప్రకటించినప్పటికీ ఈ సమాచారం తెలియక వచ్చిన ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించారు.పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖకు సంబంధించి 59, విద్యుత్ శాఖకు 26, రెవెన్యూ శాఖకు 18, హోం శాఖకు 8, వ్యవసాయ శాఖకు 5, ఇతర శాఖలకు సంబంధించి 38 అర్జీలు ప్రజావాణికి అందాయి



కలప అక్రమ రవాణాకు అడ్డు ఏది...

యాదేచ్ఛగా కలప అక్రమ రవాణా..

కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది.టన్నుల కొద్దీ కలప ఇటుక బట్టీలకు తరలుతోంది. అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడిచి రోడ్ల వెంబడి,గుట్టలలో ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు.రాత్రి,పగలు తేడా లేకుండా చెట్లను నరికి ఏ మాత్రం భయం లేకుండా ట్రాక్టర్లు,లారీల్లో తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వాల్టా చట్టానికి తూట్లు పొడిచి కలపను తరలిస్తున్నారంటే అధికారులు ఏ మేరకు వ్యాపారులతో లాలూచి పడ్డారో అర్థం చేసుకోవచ్చునని అన్నారు.ప్రతిరోజూ రోడ్డు మార్గాల్లో కలప తరలుతోంది.అధికారుల చేయి తడిపితే ఎటువంటి ఇబ్బంది ఉండదని,లేని పక్షంలో వేలకు వేలు అపరాధ రుసుం వేసి చేస్తున్నారని అంటున్నారు.విపరీతంగా చెట్లు నరికివేయడంతో వాతావరణ సమతుల్యం దెబ్బతిని వర్షాలు కురవక కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముంటుందని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు.అడవులు కనుమరుగు అవడంతో వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చెట్ల నరికివేతను అడ్డుకోవాల్సిన అవసరం ఉంది.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు.

## మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం

### మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి

జగిత్యాల : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం అని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి -లక్ష్మణ్ కొనియాడారు.. దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ మృతి పట్ల జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ విచారణ వ్యక్తం చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు.శుక్రవారం ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్స్ పూలమాలవేసి నివాళులర్పించారు.

## ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ దందా

వరంగల్ : ఉమ్మడి వరంగల్ తో పాటు చుట్టుపక్కల జిల్లాల నిరుపేదలకు పెద్ద దిక్కుగా ఉన్న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు లేబరటరీల దందా జోరుగా నడుస్తోంది. ఎంజీఎం ఆసుపత్రిలోని ల్యాబ్ సిబ్బంది తో పాటు కొంతమంది పెద్ద డాక్టర్ల సహకారంతో ప్రైవేటు ల్యాబ్ ల నిర్వాహకులు నేరుగా హాస్పిటల్ లోపలున్న వార్డుల్లోకి ఎంటర్ అవుతున్నారు. ఎంజీఎంలో ల్యాబ్ సౌకర్యాలు సరిగా ఉండవని, రిపోర్టులు సరిగా ఇచ్చే పరిస్థితి కూడా ఉండదని పేషెంట్లను మాయ మాటలతో బోల్తా కొట్టిస్తున్నారు. అనంతరం వారి నుంచి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని, టెస్టులకు తరలిస్తున్నారు. ఎంజీఎంలో ఉచితంగా చేసే టెస్టులకు కూడా రూ.వెయ్యికి పైగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఇదంతా ఎంజీఎం డాక్టర్ల కనుసన్నల్లోనే జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొన్నేళ్లుగా ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ ల దందా సాగుతుండగా, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రైవేటు సిబ్బందికే వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయిఎంజీఎం ఆసుపత్రిలో అన్ని రకాల టెస్టులు చేసేందుకు ల్యాబ్ సౌకర్యం అందుబాటులో ఉంది. కానీ ఆయా ల్యాబ్ ల్లో అప్పుడప్పుడు కెమికల్స్ కొరత ఏర్పడి వివిధ టెస్టులకు అంతరాయం ఏర్పడుతోంది. అంతేగాకుండా ఎంజీఎంకు వచ్చే రోగుల తాకిడి దృష్ట్యా అప్పటికప్పుడు రిపోర్టులు అందించడంలో కూడా కొంత ఆలస్యం జరుగుతుంటుంది. దీనిని ఆసరాగా చేసుకుని కొంతమంది ప్రైవేటు ల్యాబుల నిర్వాహకులు ఎంజీఎంలోకి ఎంటరై దందా మొదలు పెడుతున్నారు.ఎంజీఎం హాస్పిటల్ ముందున్న ల్యాబ్ లకు సంబంధించిన సిబ్బంది అన్ని వార్డుల్లో కలియ తిరిగి, ఎవరికైనా టెస్టులు అవసరమేమో కనుక్కుంటున్నారు. అనంతరం వారిని నెమ్మదిగా మాటల్లో పెట్టి ప్రైవేటు ల్యాబుల్లో టెస్టులు చేయించి, వెంటనే రిపోర్టులు కూడా తెచ్చి ఇస్తామంటూ నమ్మబలుకుతున్నారు. దీంతో చేసేదేమీ లేక హాస్పిటల్ లో అడ్మిట్ అయిన రోగులు వారికి శాంపిల్స్ ఇచ్చేందుకు ఒప్పుకుంటున్నారు. డాక్టర్లు రాసిన ఏ చిన్న టెస్టు చేసేందుకైనా ప్రైవేటు ల్యాబుల సిబ్బంది రూ.వెయ్యికి పైగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో అంతకుమించి కూడా వసూలు చేస్తారని, అక్కడి డాక్టర్లకు నెలవారీగా మామూళ్లు ఇచ్చి ప్రైవేటు ల్యాబ్ ల నిర్వాహకులు ఈ దందా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఎంజీఎం ఆస్పత్రిలో ల్యాబ్ సౌకర్యాలు సరిగా ఉండవని, రిపోర్టు సరిగా రాదని ప్రైవేట్ లో చేయించుకోమని పేషెంట్లకు కొంతమంది వైద్యులే ఉచిత సలహాలు ఇస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతోనే పేషెంట్లు ప్రైవేటు ల్యాబ్ ల సిబ్బందికి శాంపిల్స్ ఇస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి గతం నుంచే ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ ల దందా ఇష్టారీతిన సాగుతోంది. ఈ విషయంపై ఎవరైనా ఫిర్యాదులు చేస్తే తప్ప ఎంజీఎం ఉన్నతాధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఉచిత వైద్యం కోసం ఎంజీఎం కు వస్తున్న నిరుపేదలకు ప్రైవేటు ల్యాబ్ల వ్యవహారంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతుండగా.. ఇకనైనా ఆసుపత్రి ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేటు ల్యాబుల దందాకు అడ్డుకట్ట వేయాలని రోగులు, వారి బంధువులు డిమాండ్ చేస్తున్నారు. ఎంజీఎంలో ల్యాబ్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు ఎప్పటికప్పుడు రిపోర్టులు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరి ఎంజీఎం ఉన్నతాధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటారో.. లేదా ఎప్పటిలాగే ప్రైవేటు ల్యాబ్ నిర్వాహకులకే వత్తాసు పలుకుతారో చూడాలి.

## డివైడర్‌ను బైక్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి

హుజూర్ నగర్ : హుజూర్ నగర్ రూరల్. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం గోపాలపురం గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసు కుంది. మృతుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన నెంబరబోయిన దుర్గాప్రసాద్ (26) శీలం ఉపేందర్ (24) లు హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి సమీప బంధువులను పరామర్శించ చడానికి వచ్చారు.

## గ్రంధాలయ సంస్థ చైర్మన్ ను కలిసిన తాండూరు నాయకులు



**తాండూర్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి :**

తాండూరు మండలం చెంగోల్ మాజీ ఎంపీటీసీ గౌడి వెంకటేశం పలువురు గ్రామస్తులు వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పారు. శుక్రవారం రోజు బొంరాస్ పేట్ మండలం చౌదరి పల్లిలోని చైర్మన్ నివాసంలో కలిసిన నాయకులు వ్యక్తిగతంగ గతంలోని పరిచయాల కారణంగా చైర్మన్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ శ్రీనివాస్, దస్తయ్య, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

## నవాబ్‌పేట మండలం చించల్ పెట్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ కనక దుర్గమ్మ జాతర మహోత్సవలు





**నవాబుపేట్ మోమిన్ పేట్ డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి )**

పండుగలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేనా భీమ్ భరత్ గారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర సెక్రటరీ గణపురం ప్రసాద్, సాయి కుమార్ , వెంకట్ రెడ్డి , గ్రామ అధ్యక్షులు పాండు రంగా రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ , వైస్ ప్రెసిడెంట్ మొహమ్మడిన , ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ శైక్ తిప్పు సుల్తాన్ , వెంకటయ్య ,నానచ్చరి వెంకట్ రెడ్డి , దశరథ్ రెడ్డి , ఎం వెంకట్ రెడ్డి , బీరయ్య , కొండ రెడ్డి , జి ప్రసాద్ , రాజేందర్ రెడ్డి , బాగారి రాజు, మద్దెల శ్రీనివాస్, ఎం గోవింద రెడ్డి , పి శ్రీశైలం , పులుసు మామిడి రాములు , డీ రవీందర్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.....

# భారత మాజీ ప్రధానికి ఘన నివాళులు

**తాండూరు డిసెంబర్ 27 ప్రజా జ్యోతి:**



భారత మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికే తీరని లోటని తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్, సర్దార్ ఖాన్, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, వెంకన్న గౌడ్,రాము ,భీం సింగ్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి తదితరులు పేర్కొన్నారు. శుక్రవారం రోజు తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత ప్రధానిగా,ఆర్థికవేత్తగా, గొప్ప రాజకీయ, సామాజిక నాయకులుగా దేశానికి ఎన్నో సేవలు అందించారని ఆయన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీతో పాటు దేశానికీ కూడ తీరని లోటని,ఆయన మరణం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. మాజీ ప్రధాని ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి నివాళులు అర్పించారు.

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

**- దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో తెచ్చిన ఆర్థిక వెత్త**

**- ఘనంగా నివాళులర్పించిన పరిగి కాంగ్రెస్ నాయకులు**

**పరిగి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):**



పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తాలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పరిగి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ మృతిపట్ల సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో ముందుండి నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడని, కేంద్ర ఆర్థిక మంత్రిగా దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని, భారత మాజీ ప్రధాని మేధావి రాజనీతిజ్ఞుడు అయిన మన్మోహన్ సింగ్ వినయానికి, విజ్ఞానానికి, సమగ్రతకు ప్రతి రూపం అని అన్నారు. కోట్లాది మంది ప్రజల జీవితాలను దారిద్ర్యం నుంచి బయటకు తీసుకువచ్చారని ఆయన మృతి దేశానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యుబ్, అనేం అంజనేయులు, చిన్న నర్సిములు, రామకృష్ణ, మహిపాల్, సత్యనారాయణ, కృష్ణరెడ్డి, ఉపాధ్యక్షులు ఏజాజ్, రామకృష్ణ రెడ్డి, సర్వర్, వెంకట్ రాంరెడ్డి, కుడుముల వెంకటేష్, జగన్, మల్లేశ్, రాజ పుల్లారెడ్డి, రామచంద్రయ్య, వెంకటేష్, నసీర్, శ్రీను, టౌర్యనాయక్, మాదవ్రెడ్డి, పర్వత్రెడ్డి, శ్రీకాంత్రెడ్డి, యాదయ్య, రవికాంత్రెడ్డి, వేణుగోపాల్రెడ్డి, అనిల్, బాలు, గణేష్, రవి నాయక్, ఖాలిద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే28న ఎన్కతల శనీశ్వర ఆలయంల మార్గశిర కృష్ణ త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

**-ఆలయ కమిటీ ఈవో నరేందర్**

**మోమిన్ పెట్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి )**

ఈనెల 28న వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలం ఎన్కతల శంకర్ భారతి మహారాజ్ ఆశ్రమంలో ఉన్న శ్రీ శనీశ్వర స్వామికి మార్గశిర కృష్ణ త్రయోదశి అనురాధకూడి నక్షత్రంతో వస్తుందని జ్ఞాతకరీత్యా శని దశ అంతర్జనులు అర్ధాష్టము అష్టము ఏలినాటి నుండి శని నడుచున్నదినా వారు తమ దోష నివారణ పూజలు ఎంచుకోవడానికి చాలా అరుగైన రోజని ఆలయ కమిటీ ఈవో నరేందర్ తెలిపారు ఇంత పవిత్రమైన రోజు చాలా సంవత్సరాలు తర్వాత వచ్చిన శ్రీ శనీశ్వర స్వామికి నల్ల నువ్వుల నూనె నల్లని గుడ్డ తో తైలాభిషేకం వేయిస్తే మనిషికి పట్టిన శని పోతుందని పురోహితులు చెబుతున్నారు ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం ఉచిత వైద్య శిబిరం త్రాగు నీటి వసతి శంకర్పల్లి మోమిన్ పేట సంగారెడ్డి హైదరాబాద్ నుండి స్పెషల్ బస్సులో సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు వివిధ ప్రాంతాల భక్తులు మార్గశిర కృష్ణా త్రయోదశి నాడు శనీశ్వరుని దర్శించుకొని తమ కోరికలు నెరవేర్చుకోవాలని ఆయన భక్తులకు సూచించారు



# దళిత వాడాలో పరిశుభ్రత కనుమరుగు..

**-మురికి కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారం..**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 27 :**

చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోనీ మందిపల్ గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరచండని గ్రామస్తులు పదే పదే చెబుతున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.గ్రామంలో ఎస్సి కాలనిలో,జిల్లా పరిషత్ పాఠశాల దగ్గర పారిశుధ్యం అధ్వానంగా ఉంది.ఎక్కడ చూసినా చెత్త చెదారం దర్శనమిస్తున్నాయి.కొన్నిరోజులు గడిస్తే రోడ్డు పై వెళ్లాలంటే ముక్కు మూసుకొని వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడుతుందనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురికి కలువ,మొరిలలో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో ఎక్కడ చెత్త అక్కడ ఆగిపోయి నీరు కదలని పరిస్థితి ఏర్పడింది.రోజుల తరబడి నీరు నిలవడంతో దుర్వాసన వస్తోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# కోడంగల్ అభివృద్ధిని చేపట్టండి

**-కోడంగల్ ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు, ఎస్ బి గుల్షన్**

**కొడంగల్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్:**

కొడంగల్ ప్రాంత అభివృద్ధి కి కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం కొడంగల్ పట్టణ అభివృద్ధి ఎందుకు చేపట్టడం లేదు..? కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా ఇరుకుగా ఉండటంతో ప్రతీ నిత్యం వాహనదారులు నరకాయతన పడుతున్నారు. చౌరస్తా ను వెడల్పు చేస్తామని అధికారులు పరిశీలించినా.. ఇప్పటి వరకు పనులు చేపట్టలేదు. ఇరుకుగా ఉండటంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. తాండూరు నుండి యాద్గిర్ రూట్ లో వచ్చే వాహనాలు రాంగ్ రూట్లో వస్తున్నాయి ఈ విషయం పోలీసులకు, అధికారులకు తెలిసిన చర్యలు చేపట్టకపోవడం విడ్డూరం, రాంగ్ రూట్లో వస్తున్న బస్సులు లారీలు మరి ఇతర వాహనాలతో యాక్సిడెంట్ అయితే ఎవరు బాధ్యులు వహిస్తారని, వినాయక చౌరస్తా పరిస్థితి చాలా అధ్వానంగా మారిందని దుయ్యబట్టారు ఒక వాహనం వస్తుందంటే మరో వాహనం ఆగాల్సిందే. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో టిఆర్టిసి దుకాణ సముదాయాలు నిర్మాణం చేపడ్తమని చెప్పి నెలలు గడుస్తున్న అమలుకు నోచుకోవడం తో అధికారుల తీరు అర్థం అవుతుందని మండిపడ్డారు, షాదీఖానా(ఉర్దూ ఘర్) దుస్థితి గురించి ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా.. అధికారులు, ప్రభుత్వం స్పందించడం లేదు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేవలం కాగితాలకే పరిమితం అవుతోందని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా..కొడంగల్ పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టకపోవడం



ఏమిటని ప్రశ్నించారు . కొడంగల్ పట్టణంలోని పలు కాలనీల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా కొడంగల్లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అదే విధంగా కొడంగల్ పట్టణంలోని వార్డుల్లో మిషన్ భగీరథ తాగు నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే రాబోయే వేసవి కాలంలో మరిన్ని ఇబ్బందులు తప్పవు. గతంలో ఉన్న తాగు నీటి పైప్ లైన్ లను తొలగించి భగీరథ పైప్ లైన్ లు ఏర్పాటు చేసి కుళాయి కనెక్షన్ ల లో చర్రలు బిగించడం తో అసలుకే ఎసరు వచ్చింది. అధికారులు స్పందించి తాగు నీటి సరఫరా లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి. ముందు కొడంగల్ మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం, అధికారులు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. సమావేశంలో ఎండీ.సర్ఫజ్ హుసేన్, సయ్యద్ ముస్తఫా, షేక్ ఆబిద్, షేక్ రోమన్, ఎండీ. అజహర్, ఎండీ. మూర్తజా, ఎండీ. అమిర్ హుసేన్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కీ ఘనంగా నివాళులు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 27 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో చౌడాపూర్, కన్మాకాల్వ, గ్రామంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కీ ఘన నివాళి అర్పించిన నాయకులు, ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి అశోక్ కుమార్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఢిల్లీ ఎయిమ్స్ లో చేర్పించారు.చికిత్స పొందుతూ మృతి చెందారు చాలా బాధాకరమైన విషయం అని 2004 నుంచి 2014 వరకు భారత ప్రధాని ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మన్మోహన్ సింగ్ 5 పర్యాయాలు రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ 1987 లో పద్మ విభూషణ్ అందుకున్నడు 1991 నుండి 96 వరకు ఆర్థిక మంత్రిగా సేవలు అందించారు.ఐదుసార్లు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం 13వ భారత ప్రధానిగా,1982 నుండి 85 వరకు ఆర్బిఐ గవర్నర్ గా ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్ గా,యూజీసీ చైర్మన్ గా సేవలు అందించారు అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండలం కేంద్రంలో నుంచి మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము,గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య,బీసీ సెల్ అధ్యక్షులు లింగం,సీనియర్



నాయకులు,యాదయ్య,నరేందర్,రామారావు,రాజు,కృష్ణయ్య,అంజి,వల్య నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు,మణికంఠ,నర్సిములు,సంతోష్,నవీన్,రాజు,అంజి,మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.అదేవిదంగా కన్మాకాల్వ గ్రామంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మల్లేష్, ముదిరాజ్ శ్రీకాంత్,సుదర్శన్,రాజు,శివ,నర్సింలు,బాలు,రమేష్,జైపాల్, చంద్ర గౌడ్,రంగయ్య,కుమార్,శ్రీను,తదితరులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోలో నూతన సంవత్సర సందడి

**-పదవి విరమణ పొందనున్న కండక్టర్ కు శుభాకాంక్షల వెల్లువ**

**తాండూరు డిసెంబర్ 27 ప్రజా జ్యోతి :-**

ఈనెల 31న పదవి విరమణ పొందనున్న ఆర్టీసీ కండక్టర్ పి చంద్ర శేఖర్ తో పాటు పలువురు ఆర్టీసీ ఉద్యోగులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు ఆర్టీసీ డిపోలో కండక్టర్గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ ఈనెల 31న పదవి విరమణ పొందడం బాధాకరంగా ఉన్నప్పటికీ నూతన సంవత్సరానికి ముందు రోజు సంతోషపెట్టే విధంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికే విధంగా ఉందని పేర్కొన్నారు. 2025 జనవరి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇన్నాళ్లపాటు ఉద్యోగరీత్యా అందరం కలిసి విధులు నిర్వహించామని



గుర్తు చేశారు. సంవత్సరం ముగింపులో పదవి విరమణ పొందడం మరవలేని జ్ఞాపకంగా ఉంటుందన్నారు. ఈ వేడుకలలో తాండూర్ ఆర్టీసీ ఉద్యోగులతో పాటు ప్రయివేట్ ఎయిర్ బస్సు డ్రైవర్స్, ఆర్టీసీ సెక్యూరిటీ డిపార్ట్మెంట్ ఉద్యోగి విక్టర్ మోజస్ గౌడ్,రిటైర్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్దుల్ జబ్బర్, వైస్ ప్రెసిడెంట్ ఎం కె రెడ్డి, జాయింట్ సెక్రెటరీ జి వీరన్న, సంజయ్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సాదిక్ డెలిగేట్ వెంకటయ్య, ఎం సతీష్ కుమార్, ఆర్టీసీ కార్మికులు ఉన్నారు.

# తెలంగాణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ జనరల్ సెక్రటరీ ని కలిసిన మండల యూత్ ప్రెసిడెంట్ సుభాష్

**మోమిన్ పేట్ డిసెంబర్ 27 (ప్రజాశక్తి )**



తెలంగాణ రాష్ట్ర స్టేట్ యూత్ ప్రెసిడెంట్ శివ చరణ్ రెడ్డి జనరల్ సెక్రటరీ సంతోష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా హైదరాబాదు వారి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి పూలమాలలు వేయడం జరిగిందని మోమిన్ పేట్ మండల యూత్ ప్రెసిడెంట్ చిట్టెంపల్లిసుభాష్ తెలిపారు శుక్రవారం వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి కాంగ్రెస్ తరపున యూత్ ప్రెసిడెంట్ ఎన్నికైన శుభ సందర్భంగా అభివృద్ధి చేసేలా కృషి చేయాలని వారు సూచించారు మండలంలో గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న ముందుండి పనిచేయాలని వారు అన్నారు కాంగ్రెస్లో అయంలో అభివృద్ధి బాటలో నడవాలని గ్రామంలో మండలంలో మంచి పేరు సంపాదించుకోవాలని వారు సూచించారు స్టేట్ లెవెల్ లో అభివృద్ధికి సంబంధించిన సమస్యలు ఉంటే పై స్థాయిలో గుర్తుచేయాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో జైపాల్ ప్రదీప్ రామ్ చందర్

# కోడంగల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ నారాయణ రెడ్డి




**కొడంగల్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్ :**

పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది పోలీస్ కీర్తిప్రతిష్టలు పెంచేలా విధులు నిర్వర్తించాలన్నారు, వార్షిక తనిఖీల్లో భాగంగా శు క్రవారం కొడంగల్ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ నారాయణ రెడ్డి సందర్శించారు, ఈ సందర్భంగా కొడంగల్ పోలీస్ స్టేషన్ లో డి ఎస్ పి. శ్రీనివాస్, సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై సత్యనారాయణ లతో కలిసి ఎస్ పి నారాయణ రెడ్డి పోలీస్ స్టేషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న ప్రతి రికార్డును తనిఖీ నిర్వహించి, ఎఫ్ఐఆర్ నమోదు, ప్రతి ఒక కేసుకు సంబంధించిన పూర్వపరాలు అన్నీ పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూడాలన్నారు, పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు, చట్టాన్ని గౌరవించే వాళ్ల దగ్గర స్నేహ భావంతో మెలగాలని అన్నారు, రాత్రి వేళల్లో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడుతున్నారని అలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు, ఇటీవల తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు, అక్రమ ఇసుక రవాణా, దొంగతనాలు, హత్యలు తదితర వాటిపై ప్రత్యేక నిఘా తో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, కర్ణాటక రాష్ట్రం సరిహద్దు కావడంతో అక్రమ వ్యాపారాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**-దొంగతనాలను అరికట్టేందుకు సీసీ కెమెరాల నిఘా ఉండాలి**

**-తాండూర్ పట్టణ సిఐ సంతోష్ కుమార్**



**తాండూర్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి :-**
అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని సైబర్ నేరగాళ్లు ఫోన్ సంభాషణతో చెప్పే మాయ మాటలను నమ్మొద్దని తాండూర్ పట్టణ సీఐ సంతోష్ కుమార్ సూచించారు. శుక్రవారం రోజు తాండూరు మండలం ఖాంజాపూర్ గ్రామంలోని ప్రజలు యువకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ద్వారా గ్రామాలలో ప్రజలకు అవగాహన కలిగించేందుకు పోలీస్ కళా బృందాలతో అనేక కార్యక్రమాలలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు సైబర్ నేరగాళ్ల మాటలకు లోబడి మోసపోతారనే సంకేతాలు ఇస్తున్నామన్నారు. పోలీస్ కళాకారులు చెప్పే ప్రతి అంశాన్ని ప్రజలు గ్రహించి అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా రాత్రి వేళలో దొంగతనాలకు పాడుపడే వ్యక్తులను గుర్తించేందుకు సీసీ కెమెరాల నిఘా తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా గ్రామంలోకి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడిన సిసి కెమెరాలు హాలో నమోదు అవుతుందని గుర్తు చేశారు.

## ఆంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం ఎమ్మెల్యేలకు తగదు...

**-కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**



**కూకట్ పల్లి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :**
ఆంధ్ర ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతున్నారు అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు ధ్వజమెత్తారు.. గురువారం ఆయన క్యాంపు కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతూ ఈ విధంగా స్పందించారు. శిక్షణ తరగతుల్లో నేర్చుకుంది ఇదేనా..కనీసం ఏం మాట్లాడుతున్నాం అని విజ్ఞత కోల్పోవడం చాలా దురదృష్ట కరమని అన్నారు. సినీ పరిశ్రమ ను చెన్నారెడ్డి తమిళ నాడు నుండి హైదరాబాద్ నగరానికి తీసుకొచ్చారు అని గుర్తు చేశారు. హైద్రాబాద్ మహా నగరంలో సినీ పరిశ్రమ ద్వారా లక్షల మంది ఉపాధి పొందుతున్నారు అని, అందరూ మన బిడ్డలే అని దయచేసి ఆంధ్ర, తెలంగాణ అనే భావం తేవద్దు అని హితవు పలికారు. హైదరాబాద్ నగర ప్రజలు ప్రశాంతత కోరుకొంటున్నారు. నగర ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఏ పార్టీ ఎమ్మెల్యే అయిన మాట్లాడితే ఊరుకునేది లేదు అని మాధవరం కృష్ణారావు హెచ్చరించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు



**మోమిన్ పెట్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి)**
మోమిన్ పెట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో శుక్రవారం రోజు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ దూరదృష్టి గల నాయకుడు, ప్రఖ్యాత ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారతదేశ పురోగతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఘనత ఆయనది అని అన్నారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన కృషి, దేశ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎప్పటికీ గుర్తుండి పోతుందన్నారు. మన్మోహన్ సింగ్ మరణంతో కాంగ్రెస్ పార్టీ ఒక సుశిక్షితుడైన సైనికుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయమే తన నిర్ణయంగా శిరసావహించిన మన్మోహన్ సింగ్, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు హక్కుగా కల్పించిన ఘనత మన్మోహన్ సింగ్ కి దక్కుతుందన్నారు. విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి ఎన్నో చట్టాలు మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని గుర్తు చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. మన్మోహన్ సింగ్ చిత్తశుద్ధి, ప్రజాసేవ పట్ల అంకితభావం మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఈ విషాద తరుణంలో ఆయన కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు తన సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ పటేల్. చంద్రశేఖర్ పటేల్ ఏఎంసి డైరెక్టర్ బంటు వెంకటేశం మండల్ ఎస్ఎస్ఎల్అధ్యక్షుడు కృష్ణ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ రవి సర్పంలు మల్లయ్య మహేందర్ బంటు శ్రీశైలం నవీన్ వెంకట్ రెడ్డి ఫక్రుద్దీన్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి

**- చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**

**- చేవెళ్లలో జై భవాని ఫుడ్ కోర్ట్ ప్రారంభం**



**చేవెళ్ల డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):**
యువత స్వయం ఉపాధితో ఎదగాలని చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో జై భవాని ఫుడ్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఎదురుచూస్తూ సమయాన్ని వృధా చేసుకోవద్దని స్వయం ఉపాధి రంగాల నుంచి ఇతరులకు ఉపాధి కల్పించాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించి మంచి పేరు తెచ్చుకోవాలి అన్నారు. ఆహార విషయంలో క్వాలిటీ పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగారి రాములు, మండల మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, జై భవాని ఫుడ్ కోర్ట్ ప్రొప్రైటర్ శివకుమార్ బంగారి రవి, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ ఆర్థిక వనరులు పూర్తిగా అడగండి పోయిన పరిస్థితి నుండి కాపాడిన వ్యక్తి మన్మోహన్ సింగ్

**-కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్...**



**బాలానగర్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :**
భారతదేశం నేడు ఆర్థికంగా ఇంత పటిష్టంగా ఉండటానికి కారణం నాడు ప్రధానిగా ఆర్థిక మంత్రిగా రిజర్వు బ్యాంకు గవర్నర్గా డాక్టర్ మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే కారణమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి రమేష్ ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వనరులు పూర్తిగా అడుగంటి పోయిన పరిస్థితుల నుండి దేశం ఆర్థికంగా సగర్వంగా తలెత్తుకునే స్థాయికి చేరడం వెనక మన్మోహన్ సింగ్ కృషి ఎంతో ఉందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు రమేష్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షురాలు, మార్కెట్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు మరియు బ్లాక్ అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనార్టీ నాయకులు, ఎస్సీ సెల్ మరియు బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మన దేశ మాజీ ప్రధానమంత్రి శ్రీ మన్మోహన్ సింగ్ పూలమాల వేసి నివాళ్లు అర్పించినరు

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి )**



మన దేశ మాజీ ప్రధానమంత్రి శ్రీ మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతూఅయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, శ్రీ కె.యం.ప్రతాప్ .127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్లో, స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీసెల్ అధ్యక్షులు జలీల్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముహమ్మద్ కాజా, మేకల ఎల్లయ్య , షేక్ బాబు మియా, పాషా, వాజిద్, నారాయణ, మజర్, సోహెల్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ స్థాయిలో బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

-జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి

-రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతాం..

-మాధవరం కాంతారావు...

కూకట్ పల్లి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్రంలో పోలింగ్ బూత్ స్థాయి నుండి బిజెపిని మరింత బలోపేతానికి ఆపార్టీ నేతలు పనిచేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిజెపి పోలింగ్ బూత్ కమిటీల సమావేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు సూర్య రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు పూర్తి చేసిన సభ్యత్వ నమోదు, పోలింగ్ బూత్ కేంద్రాలకు సంబంధించిన బూత్ అధ్యక్షులు వారి పూర్తి కమిటీల నియామక వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ పట్ల సానుకూలత ఉందని తదనుగుణంగా బిజెపి సభ్యత్వాలు సుమారు ఆశించిన స్థాయిలో నమోదు కావడం హర్షించదగ్గ విషయమని, ఇక పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి అన్ని చర్యలు చేపట్టి వీలైనంత త్వరగా బూత్ కమిటీలను పూర్తి చేయాలని డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దిశానిర్దేశం చేశారు. అనంతరం మాధవరం కాంతారావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సవంలా



జరుగుతుందని, భాజపా అభిమానులు, మద్దతుదారులతో పాటు సామాన్యులు సైతం పార్టీ మెంబర్షిప్ తీసుకోవడం రెట్టింపు ఉత్సాహాన్ని పార్టీ శ్రేణుల్లో నింపుతుందని అన్నారు. కాగా అసెంబ్లీ స్థాయిలో ఇప్పటికే యాభై వేలు పై చిలుకు సభ్యత్వాలను పూర్తి చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ పార్టీ పాలనా వైఫల్యాలను మరింతగా ప్రజలలోకి తీసుకెళ్ళి రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో బిజెపి సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు సూర్య ప్రకాష్, సీనియర్ నాయకులు శ్రీధర్ రావు, బిజెపి శ్రేణులు భగవంత్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రాము, గోపి, అనీల్, సంతోష్, శేఖర్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నగూడ గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దు

- మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డికి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు



చేవెళ్ల డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):

రామన్నగూడ గ్రామాన్ని చేవెళ్ల మున్సిపాలిటీలో కలపొద్దని రామన్నగూడ గ్రామస్తులు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలో రామన్నగూడ గ్రామ విలీనాని వ్యతిరేకిస్తూ మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... రామన్నగూడ గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపడం వల్ల గ్రామంలో ఉన్న ప్రజలు ఉపాధి హామీ పథకానికి దూరమై ఉపాధిని కోల్పోతరన్నారు. ప్రజలు అధిక పన్నులు చెల్లించాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ వద్దు గ్రామపంచాయతీ ముద్దు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దోళ్ల ప్రభాకర్, దయాకర్, మహేందర్, రమేష్, శేఖర్, కుమార్, మోహన్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారతదేశ ఆర్థిక , ఆధ్యాత్మిక , ఆధ్యుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి )

మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... 1982 నుండి 1985 వరకు ఆర్.బి.ఐ గవర్నర్, 1991 నుండి 1996 వరకు భారతదేశ ఆర్థిక మంత్రిగా మరియు 2004 నుండి 2014 దేశ ప్రధానిగా పనిచేసి భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యేక సంస్కరణలు రూపొందించారు.. అలాగే పేద ప్రజల మనుగడ కోసం ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత పథకలు ప్రవేశపెట్టి విదేశీ వ్యాపార వర్తక పెట్టుబడులను ఆకర్షించారు.. భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా రుణమాఫీ పరిచయం చేసిన మహోన్నుడు మన్మోహన్ సింగ్ .. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు కోట్ల మంది రైతులకు 72,000 కోట్ల రుణమాఫీ మన్మోహన్ సింగ్ హయాంలో జరిగిందన్నారు.. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చిరకాల కోరిక రాష్ట్ర విభజన అనుకూల,అననుకూల పరిస్థితులను ఆలోచించి రాష్ట్ర విభజనకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు అని తెలిపారు.. ఈ సంతాప కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆరిఫ్ కంటెస్టెంట్ కార్పొరేటర్స్ బండి శ్రీనివాస్ గౌడ్, బాలప్ప, ఇలయ్యగౌడ్, శ్రీనివాస్ యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు బుచ్చిరెడ్డి, బలరాం, చౌదశ్రీనివాస్, కూన రాఘవేందర్ గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్, ఏమో సాగర్, గౌరీశెట్టి శివ, కృష్ణ యాదవ్, సుశాంత్, మధు, అరుణ్ గౌడ్, కే శంకర్, విజయ్ గుప్తా, తోకల శ్రీను, సంతోష్, వీరబాబు, బిల్లా, గుమస్తా మధుసూదన్, అరుణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి మరియు మైనార్టీ నాయకులు ఖాజా భాయ్, చాంద్ పాషా, షాకీర్, మక్బుల్ బాయ్, లాల్ మహమ్మద్, చోటు, తోఫిక్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు..

# మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి )

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో డా మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పుల మల వేసి తన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోల సంజీవ రెడ్డి, ఎన్.ఎం.సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ, సోమన్నా శ్రీధర్ రెడ్డి, పందిరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, కొలన్ జీవన్ రెడ్డి, ప్రసాద్, నాగి రెడ్డి, హరి, నాగరాజు, ఉస్మాన్, పిల్లి ఆంజనేయులు, రంగయ్య, షఫీ, భాస్కర్ రెడ్డి, కరణ్, తులసి, అరుణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సిపిఐ,ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకుల నివాళులు.

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి )

భారత దేశ మాజీ ప్రధాని ఆర్థిక నిపుణులు మన్మోహన్ సింగ్ మృతికి నేడు జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. దేశం ఆర్థిక నష్టాల్లో ఉన్నపుడు ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని,యూ పి ఏ హయాంలో సుమారు 3 కోట్ల రైతులకు ఉపయోగపడేలా రైతు రుణమాఫీ దేశవ్యాప్తంగా అమలుచేసిన గొప్ప వ్యక్తని,గ్రామీణ రైతులకు 100 రోజుల గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ప్రజలకు ఆర్థిక స్వావలాంబన కల్పించి,ప్రజలకు సమాచార హక్కు , విద్య హక్కు చట్టం, ప్రధానిగా ఉన్నన్ని రోజులు ఒక రూపాయి మాత్రమే జీతం తీసుకొన్న గొప్ప వ్యక్తని అలాంటి వారిని కోల్పోవడం యావత్తు భారత దేశానికి నష్టమన్నారు. వారికి సిపిఐ గా, ఏ ఐ ఎస్ ఎఫ్ గా వారి కుటుంబానికి సంతాపం ప్రకటిస్తునామని అన్నారు. ఈ కార్యక్రమంలో



సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, కార్యవర్గ సభ్యులు హరినాథ్, సహాయ కార్యదర్శి దుర్గయ్య, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు అరవింద్,శివ,భువన్, మధు, సీనియర్ జర్నలిస్టు రామస్వామి,ఆర్ పి కాలనీ అధ్యక్షుడు భాస్కర్,ఇమామ్, ప్రభాకర్,శాంతమ్మ లు పాల్గొన్నారు.

# భారతదేశ మాజీ ప్రధాని ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణం భారతదేశానికి తీరని లోటు

-ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి )

జగద్గిరిగుట్ట మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గూడవరమ్మ క్యాంపు కార్యాలయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ శ్రద్ధాంజలి సంతాప సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్మాట్లాడుతూ భారతదేశ ఆర్థికవేత్త మాజీ భారతదేశ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణం భారతదేశానికి తీరని లోటు అని అన్నారు ప్రధానమంత్రిగా పది సంవత్సరాలు యూపీఏ ప్రభుత్వాన్ని దిగ్విజయంగా నడిపి అనేక సంస్కరణలు గ్రామీణ ఉపాధి సమాచార చట్టం ఆధార్ కార్డులు ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు ప్రధాన పాత్ర పోషించి తెలంగాణ ప్రకటింప చేయడం జరిగింది భారతదేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టంగా చేసి దేశంలోనే నిలబెట్టిన గొప్ప వ్యక్తి నిరాడంబరుడు నీ గర్వి ప్రజా సేవకుడు భారతమాత ముద్దుబిడ్డ మన్మోహన్ సింగ్ ను కోల్పోయింది వారి కుటుంబానికి కార్మిక వర్గం ప్రజలు ప్రగడ సంతాపాన్ని శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో ఐఎన్టిసి జిల్లా ఉపాధ్యక్షులు ఎం జనార్ధన్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ మహిళా నాయకురాలు మంగా సులోచన లక్ష్మి కాంగ్రెస్ నాయకులు యాదగిరి శేఖర్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో భారతదేశానికి తీరని లోటు



కేశంపేట డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)

దేశ భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దిన పరిపాలన దక్షుడు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకర మనీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప అన్నారు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 92 మృతి చెందడం పట్ల కేశంపేట ముఖ్య కూడలిలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపన తెలిపారు అదేవిధంగా మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఆర్థిక మంత్రిగా రాజ్యసభ సభ్యుడిగా సలహాదారుగా ప్రణాళిక చైర్మన్గా పని చేశారని వారు అన్నారు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆదర్శాలతో ప్రజలందరూ మెలగాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు అనుమగల రమేష్ కోదూరు రాములు సింగిడి మల్లారెడ్డి పాం గోపాల్ రెడ్డి దర్శన్ ఏర్పుల లింగం తోపాటు కార్యకర్తలు ప్రజలు

# సెయిలింగ్ పోటీల్లో అగ్రస్థానంలో గోవర్ధన్, శ్రవణ్





-హుస్సేన్ సాగర్ లో సందడిగా సేలింగ్ ఛాంపియన్షిప్

ముషీరాబాద్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్‌షిప్ ఎనిమిదో ఎడిషన్ పోటీలు హుస్సేన్ సాగర్ జలాలపై సందడిగా సాగుతున్నాయి. శుక్రవారం రెండో రోజు పోటీల్లో టాప్ సీడెడ్ సెయిలర్లు సత్తా చాటారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో సబ్ జూనియర్ సెయిలర్లు ఆప్టిమిస్ట్ క్లాస్ ఆఫ్ బోట్లలో, జూనియర్ సెయిలర్లు ఐఎల్‌సీఏ-4 లేజర్ క్లాస్ బోట్లలో పోటీ పడ్డారు. హైదరాబాద్ జిల్లాకు చెందిన గోవర్ధన్ పల్లార సబ్ జూనియర్ ఓవరాల్ ఆప్టిమిస్ట్ విభాగంలో స్థిరమైన ప్రదర్శనతో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతూ స్వర్ణ పతకానికి చేరువ అవుతున్నాడు. జూనియర్ లేజర్ ఫ్లీట్‌లో నల్గొండకు చెందిన శ్రవణ్ కత్రావత్ కూడా ఒక రేసు మినహా అన్నింటినీ గెలిచి అగ్రస్థానంలో నిలిచాడు.

# సమాజంలో విశ్వకర్మల పాత్ర మరువలేనిది

-విశ్వకర్మల సమస్యలు పరిష్కరిస్తాం

-ఎంపీ ఈటల రాజేందర్

ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి



సమాజంలో విశ్వకర్మల పాత్ర మరువలేనిదని సృష్టిలో ప్రతి పనికి ముందంజలో ఉండేవారు విశ్వకర్మలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర సదస్సు శుక్రవారం కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుండి అందే ఫలాలు నేటి వరకు ఎవరికీ అందలేదో వారిని గుర్తించి ఆ ఫలాలు అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో విశ్వకర్మల బిడ్డలైన ప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంతాచారి పాత్ర ప్రతి ఒక్కరూ గుర్తిస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విశ్వకర్మలు అత్యంత ప్రీతిపాత్రులని అందుకోసం దేశవ్యాప్తంగా విశ్వకర్మ యోజన పథకాన్ని ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. విశ్వకర్మల అభివృద్ధి కోసం పార్లమెంటులో మాట్లాడే అవకాశం వస్తే నా వంతు బాధ్యతగా మీకోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నీటికైనా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వకర్మ నిరుపేదల జాబితాను రూపొందించి అందుబాటులో ఉంచితే తగిన సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సదస్సు రాష్ట్ర అధ్యక్షులు కొలే జగన్నాథ చారి అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి జాతీయ అధ్యక్షులు చెడ్డిలాల్ శర్మ, సెక్రటరీ జనరల్ దినేష్ బాయ్ శర్మ, మహిళా అధ్యక్షురాలు నారోజు జ్యోతి రమణ, నాయకులు ఆవంచ మురళీధర్ చారి, కాసోజు శంకరమ్మ, సంకోజు లింగా చారి పట్నాల సావిత్రి తల్లోజు చెన్నయ్య చారి, భాగ్యరేఖ ఇంద్రాల అశ్విని, పడాల సతీష్ చారి దండోజు గంగాధర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## జేయన్టీయుహెచ్ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్థిక సంస్కర్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి అశ్రునివాళి

కూకట్ పల్లి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :



జేయన్టీయుహెచ్ జేఏసీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి అతని ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటించారు. జేఏసీ నేతలు అతని సేవలను గుర్తు చేస్తూ మాట్లాడారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో, జిడిపి వృద్ధి చెందడంలో కీలక పాత్ర పోషించారు. దాదాపు దశాబ్ద కాలం పాటు దేశ ప్రధానిగా సుదీర్ఘ సేవలు అందించి తనదైన ముద్రవేసిన గొప్ప వ్యక్తి, ఆలోచనపరుడు, నిర్వాహకుడు, దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ, దేశాన్ని గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో, దేశాన్ని ఆర్థిక శక్తిగా మార్చడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్. నిజాయితీపరుడైన మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. దిలీప్, వైస్ ప్రెసిడెంట్ సుకుమార్ రెడ్డి, సంజయ్, సెక్రటరీ శ్రవణ్, జాయింట్ సెక్రటరీ నయాన్, శ్రీకాంత్ యూనివర్సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అభిరామ్ జనరల్ సెక్రటరీ వేణు, సైదా, ప్రణయ్, వైస్ ప్రెసిడెంట్ హర్ష, సాయి తేజ, లోకేశ్వర్ , జాయింట్ సెక్రటరీ నర్సింహ, విక్రాంత్, సాత్విక్, సిద్దార్థ్, కోఆర్డినేటర్ సుభాషిన్ జేఏసీ కమిటీ సభ్యులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు

చేవెళ్ల డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):



చేవెళ్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశంలోని గొప్ప ఆర్థికవేత్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.మన్మోహన్ సింగ్ యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా పని చేశారు.దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీలను జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి కి అందజేసిన ఎలక్షన్ సహా ఇంచార్జ్ వేములకొండ సోమశేఖర్ గౌడ్,

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి)



భారతీయ జనతా పార్టీ, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జి కిషన్ రెడ్డి పిలుపుమేరకు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆదేశానుసారం ఉప్పల్ నియోజకవర్గం, హబ్సిగూడ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీ పత్రాలను, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి కి హబ్సిగూడ డివిజన్ ఎలక్షన్ సహ ఇంచార్జ్ వేములకొండ సోమశేఖర్ గౌడ్ బూత్ కమిటీల నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా ఎలక్షన్ సహా ఇన్చార్జ్ రావుల బాలకృష్ణ గౌడ్, ఉప్పల్ అసెంబ్లీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్, పోతగాని గోపాల్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ ,రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవి నాయక్ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు బొమ్మ గౌని రఘుపతి గౌడ్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు, నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## దేవరాయ గ్రాండ్ ఘనంగా ప్రారంభోత్సవం

**-అనిల్ కుమార్ రెడ్డి శాసనసభ్యులు**



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

దేవరాయ గ్రాండ్ ప్రారంభోత్సవానికి భువనగిరి పార్లమెంటు శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా ,హాజరై ప్రారంభోత్సవం చేయడం జరిగినది వారు మాట్లాడుతూ ఇంత చక్కటి హొటల్ నిర్వహిస్తున్న యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు చక్కటి ,రుచికరమైన వంటలు వెరైటీలు ఇక్కడి ప్రజలకు నాణ్యమైన ధరలకు అందించాలని సూచించారు. యాజమాన్యం వారు మాట్లాడుతూ మా యొక్క సేవలు ఈ పరిసర ప్రాంతాల వారికి అందుబాటులో సరసమైన ధరలకు అందిస్తామని తెలియజేశారు స్థానిక కార్పొరేటర్లు నాయకులు ప్రజలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## మాజీమంత్రి హరీశ్‌రావును కలిసిన అంజన్ గౌడ్



చేవెళ్ల డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కెప్టెన్ అంజన్ గౌడ్ నగరంలోని ఆయన నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశాను. అనంతరం తిరుపతి, అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేశారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని నాయకులు అంతా కాంగ్రెస్ పార్టీ అవినీతిని ఎండగట్టాలని రాష్ట్రంలో కాంగ్రెస్ నియంత పాలన కొనసాగిస్తుందని అధికారంలోకి వచ్చి సంవత్సరమైన హామీల అమలులో విఫలం చెందింది అన్నారు. హామీలు నెరవేర్చదాక కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించాలని సూచించారన్నారు.గవర్నమెంట్ జూనియర్ కాలేజస్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కె.కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నల్ల గణేష్ కుటుంబాన్ని పరామర్శించిన

**-కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి )



మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతలపల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నల్ల గణేష్ నిన్న రాత్రి ప్రమాదవశాత్తు మరణించడం విషయం తెలుసుకున్న . వారి పార్థివ దేహాన్ని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు సందర్శించిన వారి లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి,మూడు చింతలపల్లి మండల్ మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, తూంకుంత మున్సిపాలిటీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,ఉన్నార

## హనుమాన్ ఆలయానికి విరాళం

చేవెళ్ల డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండలం తంగడిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి గ్రామానికి చెందిన మాజీ ఎంటీసీసి గొల్లగూడెం లక్ష్మారెడ్డి కొడుకులు విష్ణువర్ధన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి శుక్రవారం రూ.51 వేలు విరాళం అందించారు. ఇదే గ్రామానికి చెందిన మల్వాదా నరసింహులు రూ. 21 వేలు ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. అనంతరం ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సత్తయ్య, రాములు, శ్రీనివాస్, కృష్ణయ్య, చంద్రయ్య, పరమయ్య, నవాజ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## డివైడర్ను ఢీకొని ఇద్దరు మృతి

శేరిలింగంపల్లి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):





శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ 100 ఫీట్ రోడ్డులో ఇద్దరు బైక్ పై అతివేగంగా వస్తూ డివైడర్ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.మాదాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...తేదీ 27.12.24 నాడు ముల్క కృష్ణమూర్తి, వయసు (53) మాదాపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుమారుడు ఆకాంక్ష ( 24 )సంవత్సరాలు, వృత్తి సాఫ్ట్ వేర్ ఉద్యోగి అని అతని స్నేహితుడైనటువంటి రఘుబాబు ఇద్దరు ఉదయం 12 గంటల 30 నిమిషాలకు వారి జావా మోటార్ సైకిల్ పై బోరబండ నుండి మాదాపూర్ వెళుతుండగా మార్గమధ్యంలో పర్వత్ నగర్ సిగ్నల్ దాటగానే బైకు అదుపుతప్పి రోడ్డు డివైడర్ కు ఢీకొనగా ఇద్దరికీ బలమైన గాయాలు అయినాయని వారిద్దరిని చికిత్స నిమిత్తం మాదాపూర్ లోని మెడికవర్ హాస్పిటల్ కు తరలించగా . చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.మృతి చెందిన వారిద్దరిని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం వారి బంధువులకు అప్పగించామని తెలిపారు.

## 1, 350 కిలోల గంజాయిని పట్టుకున్న ఉప్పల్ పోలీసులు,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)

డీపీ ఈ ఓ మల్కాజిగిరి సూచనల మేరకు మరియు ఏ ఈ ఎస్ మల్కాజ్గిరి పర్యవేక్షణలో శుక్రవారం సాయంకాలం ఎస్ హెచ్ ఓ ఉప్పల్ సిబ్బందితో కలిసి ఉప్పల్ మల్లాపూర్ లో అక్రమంగా ఎండు గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఒక వ్యక్తి ని పెద్ద చెరువు, నాచారం లో పట్టుకున్నారు A1: చవన్ సతీష్ S/o. చావన్ రతన్, R/o. మల్లాపూర్, ఉప్పల్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ వద్ద నుంచి (1.350) కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని అతని పై కేసు నమోదు చెయ్యడం జరిగింది. తదుపరి నిందితుడిని విచారణ చేయగా అతను ఆంధ్ర నుండి ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు.దానిని అవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయించి లాభం పొందుతున్నాడు.

కేసులో పాల్గొన్న అధికారులు

బి. ఓంకార్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్

పి. నరేష్ రెడ్డి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్

ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం దిగ్బ్రాంతి వ్యక్తం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)

ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల ఉప్పల్ ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డితీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు . మన రాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసిన మహానుభావుడు ఆయన అని అన్నారు,

# అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ అమర్ సింగ్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)

పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 5వ డివిజన్ కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో అమ్మ శబరీ గార్డెన్ నందు నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మేయర్ అమర్ సింగ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఒక్కరికి ఆ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షలు నిండుగా ఉండాలని,ఆ అయ్యప్ప స్వామిని ప్రార్థిస్తున్నానని ఈ సందర్బంగా మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రసాన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి,సీనియర్ నాయకులు పప్పుల అంజి రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,ఇతర నాయకులు అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# భారతదేశ ఆర్థిక , ఆధ్యాత్మిక , ఆధ్యుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్








మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)

మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... 1982 నుండి 1985 వరకు %=దీ×% గవర్నర్, 1991 నుండి 1996 వరకు భారతదేశ ఆర్థిక మంత్రిగా మరియు 2004 నుండి 2014 దేశ ప్రధానిగా పనిచేసి భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యేక సంస్కరణలు రూపొందించారు.. అలాగే పేద ప్రజల మనుగడ కోసం ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత పథకలు ప్రవేశపెట్టి విదేశీ వ్యాపార వర్తక పెట్టుబడులను ఆకర్షించారు..భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా రుణమాఫీ పరిచయం చేసిన మహొన్నుడు మన్మోహన్ సింగ్ గారు.. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు కోట్ల మంది రైతులకు 72,000 కోట్ల రుణమాఫీ మన్మోహన్ సింగ్ గారి హయాంలో జరిగిందన్నారు.. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చిరకాల కోరిక రాష్ట్ర విభజన అనుకూల,అననుకూల పరిస్థితులను ఆలోచించి రాష్ట్ర విభజనకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు అని తెలిపారు.. ఈ సంతాప కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆరిఫ్ కంటెస్టెంట్ కార్పొరేటర్స్ బండి శ్రీనివాస్ గౌడ్, బాలప్ప, ఇలయ్యగౌడ్, శ్రీనివాస్ యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, బలరాం, చౌడశ్రీనివాస్, కూన రాఘవేందర్ గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్, ఏమో సాగర్, గౌరీశెట్టి శివ, కృష్ణ యాదవ్, సుశాంత్, మధు, అరుణ్ గౌడ్, కే శంకర్, విజయ్ గుప్తా, తోకల శ్రీను, సంతోష్, వీరబాబు, బిల్లా, గుమస్తా మధుసూదన్, అరుణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి మరియు మైనార్టీ నాయకులు ఖాజా భాయ్, చాంద్ పాషా, షాకీర్, మక్బుల్ బాయ్, లాల్ మహమ్మద్, చోటు, తోఫిక్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు..

# మురళి గౌడ్ జ్ఞాపకార్థంగా క్రికెట్ మెమోరియల్ టోర్నమెంట్







మొయినాబాద్ డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి)

మండలంలోని చిన్న షాపూర్ గ్రామంలో శుక్రవారం ఫైనల్స్ మ్యాచ్ నిర్వహించారు. చిన్న షాపూర్ కి చెందిన చేగురి మురళి గౌడ్. జ్ఞాపకార్థంగా స్నేహితులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆప్త మిత్రులు జగదీశ్వర్ గౌడ్ ,మధు రెడ్డి, రాజేష్ లు టోర్నమెంట్ ఆర్గనైజ్ చేశారు. ఈ టోర్నమెంట్ లో మొత్తం 34 టీములు పాల్గొన్నాయి. హెూరాహెూరీగా తలపడగా అందులో హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన స్ట్రైకర్స్ టీం విజేతలు గా నిలువగా, కుత్బుద్దీన్ గూడా గ్రామానికి చెందిన స్పార్టెన్స్ జట్టు రన్నర్స్ నిలిచింది. విజేతలుగా నిలిచిన హిమాయత్ నగర్ జట్టుకు ఆర్గనైజర్లు మొదటి బహుమతిగా 22222 రూపాయల నగదును ప్రధానం చేశారు. రన్నర్ గా నిలిచిన కుత్బుద్దీన్ గూడా జట్టుకు 11 11 11రూపాయలను నగదును బహుమతులుగా అందజేశారు. కార్యక్రమంలో ఆయా జట్టు ల,కెప్టెన్లు ఆటగాళ్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీ వ్యక్తి మృతి

**- హైదరాబాద్ బీజాపూర్ హైవే చేవెళ్ళ మీర్జా గూడ గేట్ వద్ద ఘటన**



చేవెళ్ల డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):

రెండు బైకులు ఢీకోనగా వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ళ పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల పట్టణం నుండి స్వగ్రామం అంగడి చిట్టెంపల్లి రాజ మల్లయ్య తన బైక్ పై వెళుతుండగా మీర్జ గూడ గేటు వద్ద వికారాబాద్ నుంచి చేవెళ్ళ వైపు ద్విచక్ర వాహనంపై రామస్వామి అతని భార్య మాదవి వస్తుండగా రెండు బైక్ లు ఢీకొన్న ప్రమాదంలో రాజ మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మాధవికి తల పగలగా రామస్వామి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్కాలర్షిప్ ప్రభుత్వం బిక్ష కాదు - విద్యార్థుల హక్కు

**-ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ**

**-పెండింగ్ లో ఉన్న ? 7500 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి**

**ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

స్కాలర్షిప్ ప్రభుత్వం బిక్ష కాదు – విద్యార్థుల హక్కు అని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో ఎబివిపి ఆధ్వర్యంలో భారీ ఎత్తున రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని . పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.7800 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై



ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 7800 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ కందడి శ్రీరామ్, విభాగ్ కన్వీనర్ కల్లెం సూర్య ప్రకాష్, జిల్లా కన్వీనర్ దొంతగోనిన శివకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యాంశెట్టి జగదీశ్, వీరపట్నం నగర కార్యదర్శి రుద్రపాల మహేందర్, నవీన్, పవన్, చరణ్, ఆదర్శ్, శివ, కార్తీక్, రాజేష్, రాఘవేంద్ర, ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి అధ్యక్షురాలని కలిసిన మాజీ తాజా ఉపసర్పంచ్

**- తెలంగాణ సాధించిన ఏకైక ధీరుడు కేసీఆర్**

**- జాగృతి అధ్యక్షురాలు కవితతో మాజీ తాజా ఉపసర్పంచ్ వెంకటేష్ యాదవ్**

**మనోహరాబాద్, డిసెంబర్,27 ( ప్రజా జ్యోతి)**



మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన మాజీ తాజా ఉపసర్పంచ్ నూకల వెంకటేష్ యాదవ్, జాగృతి అధ్యక్షురాలు అయిన బి ఆర్ ఎస్ నేత కల్వకుంట్ల కవితను శుక్రవారం ఉదయం కలిసి జిల్లాలో కమిటీలు ఏర్పాటు చేయాలనే విధంగా యోచనతో మనోహరాబాద్ మండల్ కొండాపూర్ గ్రామానికి చెందిన మాజీ తాజా ఉపసర్పంచ్ నూకల వెంకటేష్ యాదవ్ కు,మండల అధ్యక్షులుగా పోస్ట్ నియమిస్తున్నట్లు త్వరలో కల్వకుంట్ల కవిత సానుకూలంగా స్పందిస్తూ మాజీ తాజా ఉపసర్పంచ్ నూకల వెంకటేష్ యాదవ్ కు హామీ ఇచ్చారు.కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ త్వరలోనే టిఆర్ఎస్ పార్టీకి చెందిన జిల్లా కమిటీలు ఏర్పాటు చేస్తామని ఎవరు ఎన్ని అడ్డంకులు ఎదురు చేసినా కార్యకర్తలు భయపడవద్దని ఆమె అన్నారని నూకల వెంకటేశ్ యాదవ్ తెలిపారు. త్వరలోనే నూకల వెంకటేశ్వర యాదవ్ కు మండల కు సంబంధించిన తగిన పోస్టు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారని తెలిపారు.

# వైభవంగా పార్శ్వనాథుని పాద ప్రతిష్టాపన





**-ఏకశిల దిగంబరుడు జైన పార్శ్వినాథుడు**

**-ఆచార్య 108 వ శ్రీ ప్రసన్న సాగర్ మహారాజ్ దిగంబర్ జి ప్రేరణ**

**-జ్ఞాపకార్థం ఛత్రి ఆకారంలో గద్దె నిర్మాణం**

**కొల్చారం (ప్రజాజ్యోతి)**

ఆసియా ఖండంలోని భారత దేశం లో రెండవదిగా పేరుగాంచిన కొల్చారం లోని ఏకశిల దిగంబరుడు ప్రసిద్ధ 23 వ జైన తీర్థాంకరుడు పార్శ్వనాథుని మంగళ పాద ప్రతిష్టాపన శుక్రవారం నాడు పండితుల వేద మంత్రోత్సాహరణాల మధ్య వైభవంగా నిర్వహించారు. 108 వ శ్రీ ప్రసన్న సాగర్ మహారాజు దిగంబర్ జీ ప్రేరణ, ఆశీర్వాదంతో కొల్చారం లోని వీరభద్ర ఆలయ ప్రాంగణంలో 1984 లో పార్శ్వనాథుడు బయల్పడిన ప్రదేశంలో జ్ఞాపకార్థం జైనమతస్తుల ఆధ్వర్యంలో పార్శ్వనాథుని పాద ప్రతిష్టాపన కార్యక్రమానికి పూనుకున్నారు. నరేందర్ జైన్, విజయ్ ఇచ్చిన నక్ష ప్రకారం గద్దెను, ఛత్రి ఆకారంలో గోపుర నిర్మాణం చేశారు. శ్రీమాన్ కన్యాల్,ధన్యలాల్, శాంతి లాల్, మనోజ్ జాంత్రి వారి కుటుంబం రూ. 10 లక్షలు ఆర్థిక సహాయం అందించగా, కేవలం 25 రోజులలో డిజైనర్ నరేంద్ర జైన్ నిర్మాణ పనులు పూర్తి చేశారు. కాగా శుక్రవారం పండితులు దామోదర్ పండిత్ , రాజు పండిత్, మాదిర్ పండిత్ లు ప్రత్యేక పూజలు, పుణ్యాహవాచనం, మంగళ పాద ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జైనులు స్థానిక ప్రజలతో కలిసి పార్శ్వనాథునికి మంగళ హారతులు, ప్రత్యేక కీర్తనలు ఆలపించారు. పార్శ్వనాథుని పుణ్య పాదాల దర్శనం చేసుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సుమీర్ చందు జైన్,అజయ్ జైన్,సుమేర్ చంద్ పాండ్య,సతీష్ జైన్,గ్రామ పెద్దలు కరెంటు రాజా గౌడ్, వడ్ల ప్రభాకర్, నింగొల్ల చెన్నయ్య, ఆశన్న గారి అంజయ్య, పాంధ్ర వెంకటేశం, అరికెల నాగరాజు, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి

**-దేశానికి తీరని లోటు**



**జహీరాబాద్, డిసెంబర్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )**

భారత మాజీ ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ మృతిపట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో ముందుండి నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడు ఆయన కేంద్ర ఆర్థిక మంత్రిగా దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని,భారత మాజీ ప్రధాని, మేధావి, రాజనీతిజ్ఞుడు అయిన మన్మోహన్ సింగ్ వినయానికి, విజ్ఞానానికి, సమగ్రతకు ప్రతి రూపం కోట్లాది మంది ప్రజల జీవితాలను దారిద్ర్యం నుంచి బయటకు తీసుకువచ్చారు. ఆయన మృతి దేశానికి తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ,టిపిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ భీమయ్య, యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు కె.జగదీశ్వర్ రెడ్డి, రవీందర్ చౌహాన్, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ మైనోద్దీన్ పటేల్, మాజీ యం.పి.పి.ప్రియాంక గుండారెడ్డి, నాగిశెట్టి, ఖాసింపూర్ రాజు, రమేష్, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు జమిలాల్దోద్దీన్,సుభాష్ రెడ్డి, ఇమామ్ పటేల్, సోమప్ప,హన్మంత్ రెడ్డి, బర్కత్ అలీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రంతో ఘన నివాళి అర్పించిన రామకోటి రామరాజు

**-ఒక గొప్ప వ్యక్తిని ఈ దేశం కోల్పోయింది**

**రాయపోల్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి**



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం బాధాకరమని అయన చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాప, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక గొప్ప వ్యక్తిని ఈ దేశం కోల్పోయింది. తనదైన ప్రతభ, జ్ఞానంతో భారత దేశానికి ప్రధానిగా అపూర్వ సేవలందించిన మహనీయుడన్నాడు. తెలంగాణ ప్రజల ఎన్నో దశబ్దాల ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ను నెరవేర్చింది మన్మోహనే అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఈ చిత్రాన్ని చిత్రించి ప్రార్థిస్తున్ననన్నాడు.

# రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు నేరడిగుంట వైష్ణవి ఎన్నిక



**అందోలు, డిసెంబర్27 (ప్రజాజ్యోతి):**
అందోల్ మండలం నేరడిగుంట జిల్లా పరిషత్ పాఠశాల నుండి ఆందోల్ వైష్ణవి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనట్లు జిల్లా పరిషత్తు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. సీఎం కప్ 2024లో సంగారెడ్డి జిల్లా నుండి 224 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని అందులో మన పాఠశాల నుండి వైష్ణవి ఎన్నిక అయ్యారని ఈరోజు పాఠశాల తరుపున అందరం కలిసి మహబూబ్ నగర్ కి పంపియ్యడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా సోషల్ వర్కర్ శ్రీదర్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామం అయిన నేరడిగుంట పాఠశాల నుండి ఇటు చదువుల్లో రాణిస్తూ ఐఐటీ బాసరలో ఈసంవత్సరం ముగ్గురు విద్యార్థులు సెలెక్ట్ అయ్యాయరని అటు క్రీడల్లో రాష్ట్రస్థాయిలో రాణిస్తూ గ్రామానికి మరియు పాఠశాలకు మంచి పేరుప్రతిష్ఠలు తీసుకొస్తున్నందుకు వారిని అభినందించారు. ఒక మేస్త్రీగా పని చేస్తూ కూతురును ప్రోత్సహిస్తూ రాష్ట్ర స్థాయిలో ఎన్నికయ్యేందుకు సహకరించిన ఆందోల్ శ్రీశైలం ని ప్రత్యేకంగా అభినందించారు. మిగతా విద్యార్థులు కూడా ఈ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని శ్రీదర్ రెడ్డి ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన యువ నాయకులు అబిలాష్ రెడ్డి



**జహీరాబాద్, డిసెంబర్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )**
అనారోగ్యాలకు గురై ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అభిలాస్ రెడ్డి అన్నారు. ఝరాసంగం మండలం మేద పల్లి గ్రామానికి చెందిన బంటు వీరన్న ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 36000 రూపాయల చెక్కును నారాయణఖేడ్ ఎమ్మెల్యే సహకారంతో గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా అబిలాష్ రెడ్డి మాట్లాడుతూ బంటు వీరన్న వైద్యం ఖర్చుల కోసం నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి ని సంప్రదించగానే వెంటనే స్పందించి సీఎం సహాయ నిధి ని మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి పథకం ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఇట్టి పథకాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి పందరి రెడ్డి, శేఖర్ మజర్ పరమేశ్వర్ ముజిబ్ ఖైరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరువురి మరణానికి కారకులు ఎవరు ?





**-భాద్యులను కఠినంగా శిక్షించాలి**
**-జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీను, రాష్ట్ర నాయకులు వాల్ దాస్ మల్లేష్ గౌడ్ డిమాండ్**

**కొల్చారం (ప్రజాజ్యోతి ):**
గత రెండు రోజుల క్రితం సీఎం పర్యటన సందర్భంగా ఫ్లెక్సీల కారణంగా ఇరువురు యువకులు విద్యుత్ ఘాతంతో దుర్మరణం పాలయ్యారు. వీరి మరణానికి కారకులైన వారిని వెంటనే శిక్షించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ,రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని కిష్టాపూర్ గ్రామ శివారులో విద్యుత్ ఘాతంతో కిష్టాపూర్ గ్రామానికి చెందిన అక్కెంనవీన్, పసుల ప్రశాంత్ మృతి చెందడంతో ఇరువురు కుటుంబాలను శుక్రవారం నాడు మండల బిజెపి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీను, రాష్ట్ర నాయకులు వాల్ దాస్ మల్లేష్ గౌడ్ హాజరై పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చాలా బాధకరమన్నారు. ఈ ప్రమాదం ఎలా జరిగింది ఈ ప్రమాదం కు కారకులెవరు ముఖ్యమంత్రి పర్యటనలో బాగంగా వేసినటువంటి ఫ్లెక్సీల వలన ఈ రెండు ప్రాణాలు బలిగున్నాయని ఈ ఫ్లెక్సీలను ఎందుకు వేశారు ఎవరి గురించి వేశారు వేసిన వాళ్లే బాధ్యత వహించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ రెండు కుటుంబాలలో ఒక్కొక్క కుటుంబానికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ రెండు కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని ఎంతో భవిష్యత్ ఉన్న యువకులు ప్రమాదవశాత్తు అకాల మరణం చెందడాన్ని కుటుంబ సభ్యులు తట్టుకునే ధైర్యం వారి తల్లిదండ్రులకు భగవంతుడు ప్రసాదించాలని వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ మధ్యకాలంలో సంధ్యా థియేటర్లో జరిగిన తొక్కిసలాటలో రేవతి మరణించడంతో అల్లు అర్జున్ పై కేసులు పెట్టి జైలుకు పంపారు సినీ హీరో అల్లు అర్జున్ ఒక న్యాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక న్యాయమా అల్లు అర్జున్ కు ఒక చట్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక చట్టమా మరణాలు వేరైనా కారణాలు ఒక్కటే ఈ మరణాలకు ప్రభుత్వం బాధ్యతగా వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోద రాజేందర్, రమణారావు, మండల అధ్యక్షులు దయాకర్ గౌడ్, బీజేవైఎం మండల యువత అధ్యక్షులు పంతులు హరీష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు పల్లె రవికాంత్, మాజీ సర్పంచ్ గోదావరి, నాని, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, బీజేవైఎం యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సతీష్, సీనియర్ నాయకులు శేఖర్,ఎంబరి శేఖర్,శ్రీశైలం,సాయి,దుర్గేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం







**అందోలు, డిసెంబర్27 (ప్రజాజ్యోతి):**
ఆర్థికవేత్తగా, ఆర్థిక శాఖ మంత్రిగా, దేశప్రధానిగా దేశఅభివృద్ధిలో తనదంటూ ప్రత్యేక ముద్రవేసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేని, చిరస్మరణీయం అని కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు. గురువారం రాత్రి అనారోగ్యం కారణంగా మన్మోహన్ సింగ్ పరమపదించడంతో జోగిపేట పట్టణ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా 17వ వార్డు కౌన్సిలర్ చిట్టిబాబు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ దేశానికి ఎనలేని సేవ చేశారని, దేశం అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని, దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారని అన్నారు. ప్రస్తుతం ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఆధార్ కార్డ్ ని మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే వాడుకలోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. తద్వారా పౌరుల గుర్తింపు, ప్రజాసేవల వినియోగం సులభతరమైందని, ఆ ఘనత మన్మోహన్ సింగ్ దేనిని అన్నారు. రెండు పర్యాయాలు ప్రధానమంత్రిగా పని చేసి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపారన్నారు. ఈ రోజు దేశం ఒక గొప్ప ఆర్థిక దిగ్గజాన్ని, ఉన్నత విలువలు పాటించిన నాయకుడిని, మాజీ ప్రధానిని కోల్పోయిందని, ఇది దేశానికి తీరని లోటని అన్నారు. జోగిపేట పట్టణ కాంగ్రెస్ నాయకులంతా పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించి, మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చడమే లక్ష్యం

**-శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**



**నారాయణఖేడ్:**
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ప్లాస్టిక్ రహితంగా పట్టణంగా మార్చడమే లక్ష్యమని శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వివిధ దుకాణాలు తనిఖీ చేస్తూ 50 కిలోల ప్లాస్టిక్ ను పట్టుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలో వివిధ దుకాణాలలో తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. దుకాణ యజమానులకు, వ్యాపారులు ప్లాస్టిక్ ని వాడకుండా నియంత్రించాలని కోరారు. ప్రజలకు ఏదో అలవాటు చేస్తే వాళ్ళు అదేవిధంగా కొనసాగుతారని తెలిపారు, ఇకనుండి ప్లాస్టిక్ వాడితే ప్రభుత్వ పరంగా చర్యలు తప్పవని తెలిపారు. ప్రజలకు ప్లాస్టిక్ వాడకుండా ఉత్తేజపరచాలని కోరారు, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకుండా పట్టణాన్ని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క పట్టణ వాసులు సహకరించాలని కోరారు.

# ఇరు కుటుంబాలను ఆదుకుంటాం





**-విద్యుత్ ఘాతానికి గురైన కుటుంబ సభ్యులను పరామర్శించిన మైనంపల్లి హనుమంతరావు**

**-ఒక్కో కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ**

కొల్చారం( ప్రజాజ్యోతి ) డిసెంబర్ 27:

గత రెండు రోజుల క్రితం కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామం వద్ద కరెంట్ షాక్ తో మరణించిన నవీన్, ప్రసాద్ కుటుంబాలను శుక్రవారం నాడు కిష్టాపూర్ గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. జరిగిన సంఘటన చాలా బాధాకరమని వారిని ఓదార్చి ఇరు కుటుంబాలకు తన వంతు సహాయంగా ఒక్కొక్కరి కుటుంబానికి 5 లక్షలు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ,జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్. పబ్బతి ప్రభాకర్ రెడ్డి. మాజీ జిల్లా సర్పంచ్ లా ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, టీపీసీసి రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు, కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం, నాయకులు నర్సాపూర్ శ్యామ్ కోళ్ల సత్యం మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇంటికి వచ్చిన మైనపల్లి హనుమంతరావు,

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 27

శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా ఇంటికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,నవీన్ గుప్తా ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్నారు,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న నవీన్ గుప్తా ను మైనంపల్లి హనుమంతరావు అభినందించారు,శివంపేటలో మోడల్ స్కూల్ పునర్నిర్మాణం,అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవానికి మంత్రులు త్వరలో వస్తారని వారు హామీ ఇచ్చారు,స్రవంతి నవీన్ గుప్తా ఇంట్లో జరిగే శుభ కార్యక్రమంలో కూడా మంత్రులు పాల్గొంటారని ఆయన అన్నారు,కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న నవీన్ గుప్తాను మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేకంగా అభినందించారు.నవీన్ గుప్తాకు తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవరెడ్డి,వారాల గణేష్,కమలయ్య గారి వెంకటేష్,ప్రభులింగం



గౌడ్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,రాజు గౌడ్.బిజిలిపురం సత్తయ్య.వంజరి నాగభూషణం,సరిగారి నారాయణ,సోను,భరత్,ఆచారి, పిఎన్జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాపన బొడ్రాయి

(ప్రజా జ్యోతి) ప్రతినిధి డిసెంబర్ 27

కృష్ణ మండల పరిధిలోని 48 రోజుల తర్వాత బొడ్రాయి ప్రతిష్టాపన పూజలు నిర్వహించారు. ఆపదలో ఉన్నప్పుడు గ్రామదేవతలు తమను కష్టనష్టాల్లో నుంచి కాపాడుతారని పల్లె ప్రజలు నిర్వహిస్తారు. అమ్మవార్లకు ప్రతి కథ ఊరు మధ్యలో బొడ్రాయినీ ప్రతిష్టిస్తారు. ఏటా కొలువులు పూజలు చేస్తారు. ఊరంతా ఏకమై కులమత తేడా లేకుండా జాతర జరుపుకుంటారు. గ్రామం మధ్యలో నిలువుగా నాటిన రాయినే బొడ్రాయి అంటారు. గ్రామ నిర్మాణాల సమయంలో పొలిమేరను నిర్వహించి ఆ వైశాల్యానికి మధ్య భాగంలోని ఈ బొడ్రాయిని నిర్వహిస్తారు. అంతకుముందే బొడ్రాయి క్రింద ఎనిమిది మంది గ్రామ దేవతలకు ఆదిదేవతశక్తి స్వరూపిణిగా కొలిచే శీతల దేవి అమ్మవారి యంత్రాన్ని ప్రతిష్టిస్తారు. పెళ్లి తర్వాత ఆడబిడ్డలు ఊరు వదిలి వెళ్లేటప్పుడు గాని కొత్త కోడలు ఊర్లో అడుగు పెట్టినప్పుడు గాని బొడ్రాయిని పూజించడం గ్రామ ప్రజల ఆనవాయితీ, ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బొడ్రాయి ఉత్సవాలు నిర్వహిస్తారు. బొడ్రాయి పండుగ సమయంలో బంధుమిత్రులను పిలుచుకొని వేడుకలు జరుపుకుంటారు. ఆడబిడ్డలకు వడి



బియ్యం పోస్తారు. పంచాంగం ప్రకారం ఏ రోజున ప్రతిష్ట చేస్తారో ఏటా అదే రోజున గ్రామ ప్రజలంతా కలసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దీన్నే బొడ్రాయి పండుగ అంటారు. ఇది ఊరు మడి వేడుక రెండు రోజులు బంధుమిత్రులతో ఊరంతా కలకలలాడుతుంటారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు మహాదేవ్, కిష్టప్ప, సురేష్, సిద్ధ రాములు, జోహార్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్ఫ్ ఉద్యోగాలను సన్మానించిన జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణంరాజు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్27:

నారాయణపేట జిల్లా సెర్ప్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి సందప్ప గారిని జాతీయ యువజన సంఘం కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణంరాజు అన్న క్రిస్మస్ పండుగ సందర్భంగా సన్మాన కార్యక్రమం చేయడమైనది ఇందులో భాగంగా రాములు సిసి తదితర ఉద్యోగస్తులు పాల్గొని ఘనంగా సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేయడం చేశారు.



## ఎస్సై సాయి కుటుంబ సభ్యులను పరామర్శించిన మైనంపల్లి హనుమంతరావు



కొల్చారం... డిసెంబర్ 27:( ప్రజా జ్యోతి )

ప్రమాదవశాత్తు చెరువులో పడిన ఇద్దరిని కాపాడబోయి చెరువులో పడి మృతి చెందిన కామారెడ్డి జిల్లా భిక్కనూర్ ఎస్సై సాతెల్లి సాయి కుటుంబాన్ని శుక్రవారం నాడు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ,మెదక్ జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, బాలరాజ్, అంజయ్య, తదితరులు ఉన్నారు.

## విద్యా అర్హత ఉన్న ఓటబంది వీ ఆర్ ఏ లకు గ్రామ రెవెన్యూ వ్యవస్థలో అవకాశం కల్పించాలి.

అందోలు, డిసెంబర్27 (ప్రజాజ్యోతి):



విద్యా అర్హత ఉన్న ఓటబంది విఆర్ఏ లకు గ్రామ రెవెన్యూ వ్యవస్థలో అవకాశం కల్పించాలని మీడియాముఖంగా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఖాదిరాబాద్ గ్రామ ఓటబంది విఆర్ఏ రాజు ముదిరాజ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ వి ఆర్ ఓ, విఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి ఓటబంది విఆర్ఏ ల 40 వేల కుటుంబాలకు అన్యాయం చేసిందని, దీని వలన గ్రామాలలో చాలా ఇబ్బందులు తలెత్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రేవంత్ సర్కార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ రెవెన్యూ అధికారుల కోసం కసరత్తులు చేస్తోందని ఇది చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి గతంలో పనిచేసిన విఆర్ ఓ లకు అవకాశం ఉంటుందని ప్రకటించారు. గతంలో పనిచేసిన విఆర్ఏ లను కూడా వారి విద్యా అర్హతను బట్టి వి ఆర్ ఓ, వి ఆర్ ఏ, సర్వేయర్ లుగా నియమించేందుకు చర్యలు తీసుకోవాలని ఇందుకోసం సాద్యాసాద్యాలను పరిశీలించి ఓటబంది విఆర్ఏ లకు న్యాయం చేయాలని, మీడియా ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

## కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్న మైనంపల్లి



శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 27

శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొడకాంచి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులతో కొద్దిసేపు సరదాగా మాట్లాడారు,ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,కొడకంచి రవీందర్ గౌడ్,కొడకంచి నర్సింహులు గౌడ్,గణేష్ గౌడ్,శివప్రసాద్ గౌడ్,నాగేష్, సూర్యం చౌహాన్,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

**-టీపీఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ శంకరం ప్రభాకర్**



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

గత పదేళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆవిర్భవించిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉద్యమంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర వహించింది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదాలు తీసుకొని రాష్ట్ర సాధనలో భాగమైన ప్రజా ఫ్రంట్ ప్రజాస్వామ్య తెలంగాణ లక్ష్యంగా పోరాడుతున్నది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మహాసభలను మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ని టీఎన్జీవో భవన్లో తేదీ 30 డిసెంబర్ 2024న నిర్వహించడం జరుగుతుంది కావున ప్రజలు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు, మేధావులు ఉద్యమకారులు హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఇందుకు సంబంధించిన కరపత్ర ఆవిష్కరణ స్థానిక ఆర్ అండ్ బి విశ్రాంతి గృహంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్నెంకొండ, మహబూబ్ నగర్ జిల్లా టీపీఎఫ్ కన్వీనర్ అంబన్న,టీపీఎఫ్ శంకర ప్రభాకర్,జక్క బాలయ్య పౌర హక్కుల సంఘం పరంధాములు,డిటిఎఫ్ సూర్యచంద్ర,డిటిఎఫ్ డి చంద్రశేఖర్,కే ఎన్ పి ఎస్ బండారి నర్సప్ప,లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి తో దేశం గొప్ప మానవతా వాదిని కోల్పోయింది

**-రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**-మాజీ ప్రధాని మృతి పట్ల సంతాపం.**

**కల్వకుర్తి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):**



మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక గొప్ప మానవతా వాదిని ,గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రధాని ,ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల గోలి శ్రీనివాస్ రెడ్డి సంతాపం తెలిపి విచారం వ్యక్తం చేశారు. మన దేశం ఇతర దేశాలకు పోటీపడే విధంగా ఆర్థిక సంస్కరణలు రూపొందించి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధానిగా ఆయన పోషించిన పాత్ర తెలంగాణ ప్రజలు మర్చిపోరని గుర్తు చేశారు. మన్మోహన్ సింగ్ జీవితం నేటితరం నాయకులకు ఆదర్శనీయమని అన్నారు.

# మక్తల్ లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు





**-మనోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి కాదు దేశానికి తీరని లోటు**

**-ప్రతి పౌరుడు ఆయనను స్మరించుకోవాలిసిన అవసరం ఉంది:ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఢిల్లీలోని ఎయిమ్స్ తరలించగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తుదిశ్వాస విడిచారు. దీంతో నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మనోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి కాదు దేశానికి తీరని లోటని,దేశ ఆర్థిక స్థితిగతులు సంక్షోభంలో ఉన్నప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించిన వ్యక్తని,దేశప్రగతికి మూల బిందువు మన్మోహన్ సింగ్ అని,ప్రతి పౌరుడు ఆయనను స్మరించుకోవాలిసిన అవసరం ఉందని,.ప్రపంచ దేశాల్లో భారత దేశాన్ని పేరు నిలబెట్టిన వ్యక్తి,దేశ జిడిపి పెంచిన వ్యక్తని,అదార్ కార్డు తయారు చేసింది మన్మోహన్ సింగ్,వ్యవసాయానికి మూలాలు దొరకపోతే వంద రోజుల పనిని ప్రారంభించింది మన్మోహన్ సింగే,విద్య హక్కు చట్టం ఆహార భద్రత తీసుకొచ్చింది మన్మోహన్ సింగ్..అని దేశోన్నతికి అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది, దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడిని దేశం కోల్పోయింది, ఆయన ఆర్థిక విధానాలు దేశంలో పేదరికం తగ్గించాయి, అపర జ్ఞానం సమగ్రతతో ఆయన దేశాన్ని నడిపించారని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల త్రీవంగా దిగ్భ్రాంతి చెందుతూ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆయనను స్మరించుకుంటూ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు

**- తిమ్మాజీపేట మండల కాంగ్రెస్ నాయకులు**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పేర్కొన్నారు.శుక్రవారం రోజు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి గుర్తింపు ఆధార్ కార్డు సృష్టించిన వ్యక్తి.పీవీ నరసింహారావు కేంద్ర మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన మన్మోహన్ సింగ్ దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో, జిడిపి వృద్ధి రేటు చెందడంలో కీలక పాత్ర పోషించారు, యూపీఏ ప్రభుత్వంలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టారు ఆర్టీఐ, ఉపాధి హామీ పథకం వంటి పథకాలను ప్రవేశపెట్టడం లో ఆయన పాత్ర చాలా కీలకమైనదన్నారు తెలంగాణ ఉద్యమ సమయంలో నేతలతో కలిసి ఢిల్లీ లో వారిని కలవడం మరువలేనిది, సకల జనుల సమ్మె, విద్యార్థుల అసహజ మరణాల గురించి వివరంగా అడిగి తెలుసుకుని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియాగాంధీ తొ చర్చించి ప్రక్రియ లో పూర్తి సహకారం అందించిన వారి సేవలను జాతి ఎప్పుడుగుర్తుపెట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి,మైనారిటీ నాయకులు షేక్ ముబారక్ దానం బాలరాజు, మాధవులు, మహమ్మద్ ఉస్మాన్, లక్ష్మీనారాయణ, చిలుక ఎల్లారెడ్డి,చంద్రమౌళి గౌడ్, శ్రీనివాసులు,లక్ష్మయ్య,గిద్ద రాజు,బాలస్వామి, బంగారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**అలంపూర్, డిసెంబర్ (ప్రజా జ్యోతి):**



అలంపూర్ మాజీ శాసనసభ్యులు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు మండల పరిధిలోని బుక్కాపురం గ్రామానికి చెందిన కుమ్మరి మంగమ్మకు శుక్రవారం రూ. 26000 సిఎంఆర్ఎఫ్ చెక్కును తెలంగాణ రాష్ట్ర టెలికాం అడ్వైసరీ కమిటీ మెంబర్ మహమ్మద్ ఇస్మాయిల్ అందించారు. ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ బలహీన వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ మెంబర్లు జగన్ గౌడ్, కుర్వ గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణపురం సతీష్ రెడ్డి, వల్లూరు నారాయణ రెడ్డి, సురేష్ రెడ్డి, బోయ ఆంజనేయులు, కుర్వ మధు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మృతి

(ప్రజా జ్యోతి) ప్రతినిధి డిసెంబర్ 27 /12/2024

కృష్ణ మండలం కేంద్రంలోని భారత దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడులు, నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా మౌనవతాన్ని 20 నిమిషాలుగా అలాగే పాటించారు.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. యూపీఏ హయాంలో పదేళ్ల పాటు మన్మోహన్ సింగ్ గారు ప్రధానిగా తన సేవలు అందించారాని కొనియాడారు.గౌరవప్రదమైన నడవడిక, ప్రజాసేవ పట్ల నిబద్ధత, అపారమైన జ్ఞానం మరియు వినయం..ఇది డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి జీవిత చరిత్ర. వారు ఆర్థిక సంస్కరణలు, రాజకీయ స్థిరత్వం మరియు ప్రతి భారతీయుడి జీవితాన్ని ఉద్ధరించడానికి అంకితభావం యొక్క దేశ వారసత్వ మార్గాన్ని చూపారు. సాంఘిక సంక్షేమంపై దృష్టి సారించి, ప్రపంచ పటంలో భారతదేశ స్థానాన్ని పటిష్టం చేయడంతో ఆర్థిక శ్రేయస్సు కోసం ఆయన మొదట టెక్నోక్రాట్‌గా మరియు ఆ తర్వాత భారత ప్రధానిగా ఆయన పదవీకాలం గుర్తుండిపోతుంది. నిశ్శబ్దమైన కానీ సమర్థవంతమైన నాయకత్వానికి పేరుగాంచిన అతను దేశ సంక్షేమం కోసం బలమైన నిబద్ధతతో కఠినమైన నిర్ణయాలు తీసుకున్న సూత్రప్రాయ వ్యక్తి. నాయకుడిగా, డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి నిర్ణయాలు భారతీయ సమాజంలోని ప్రతి అంశంపై తీవ్ర



ప్రభావాన్ని చూపాయి. రాజకీయ మిత్రులు, ప్రత్యర్థులు మరియు ప్రపంచ నాయకుల నుండి అతను సంపాదించిన విశ్వాసం మరియు గౌరవం అతని లోతైన ప్రభావానికి నిదర్శనం. రాజనీతిజ్ఞుడు, పండితుడు, నాయకుడు, దూరదృష్టి గలవాడు – భారతదేశం గర్వించదగ్గ కుమారులలో . మీమరణం చాలా బాధాకరమనిది అని మౌనాన్ని కాంగ్రెస్ నాయకులు పాటించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్ది రామప్ప, భీమ్ సింగ్ నాయక్, తిమ్మన్న వీరేష్ నాయక్, ఆసిఫ్, తిమ్మన్న, ఏకే లక్ష్మణ్, సిరాజు వసి%శీ%, జహ%శీ%గిర్ , తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీని తనిఖీ చేసిన సమగ్ర శిక్ష అధికారులు





కల్వకుర్తి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)

కల్వకుర్తి మండలం కేంద్రంలోని కల్వకుర్తి, ఊరుకొండ కస్తూర్బాగాంధీ విద్యాలయాలను సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి తో కలిపి నాగర్ కర్నూల్ జిల్లా బాలిక విద్యాభివృద్ధి అధికారి, కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా కేజీబీవీ విద్యాలయాల్లో వంటగది, నిలువఉన్న సరుకులను, పలు రికార్డు లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్ పాఠాలు బోధించారు. విద్యాబోధన జరుగు తున్న తీరునుఅడిగితెలుసుకున్నారు.పదో తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో మెలకువలని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ఏజెన్సీల నుంచి కుల్లిన కూరగాయలను తీసుకోవద్దన్నారు. నాణ్యత లేని తినుబండారాలతో వంటలు చేసి విద్యార్థులకు పెట్టకూడదని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, విద్యార్థులు అనారోగ్యానికి గురైతేవారికి మెరుగైనవైద్యం అందించాలని అన్నారు. అదేవిధంగా వ్యాధులకు గురైన విద్యార్థుల వివరాలను రిజిష్టరులో నమోదు చేయాలని సూచించారు.

# మఖ్తల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి ఎన్ లింగయ్య



-ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):

వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లాలోని మఖ్తల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఆఫీస్ ను డి.ఎస్.పి ఎన్ లింగయ్య తనిఖీ నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలించి వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు పోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని, వారానికి ఒకసారి శ్రమదాన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని బాధితులు ఏ సమయంలోనైనా పోలీస్ స్టేషన్కు వస్తే అందరికీ సమాన న్యాయం అందేలా చూడాలని, బాధితులు తీసుకు వచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని సూచించారు. ఒకవేళ ఫిర్యాదు పెండింగ్ లో ఉంటే ఫిర్యాదుకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు బాధితులకు తెలుపుతూ ఉండాలని, ప్రజలకు పూర్తి భద్రత, భరోసా కల్పించాలని సూచించారు. అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు చేయాలని, అక్రమ వ్యాపారాలు చేసే వారిపై, రౌడీలు, సస్పెక్ట్స్ వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేసి ప్రతిరోజు వారిని తనిఖీలు నిర్వహించాలి. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ ఫైల్స్ ను తనిఖీ నిర్వహించి పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. వర్టికల్స్ నిర్వహణ,హెచ్ ఆర్ ఎం ఎస్ ఆన్ లైన్ వినియోగించు విధానము, టీఎస్ TS COPs ఆన్లైన్లో కేసుల వివరాలు నమోదు చేయు మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి పిటిషన్ ను ఆన్లైన్లో నమోదు చేయాలని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దొంగదనాల నివారణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు జీడి ఎంట్రీ, సిబ్బందికి రోల్ కాల్స్ నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సీసీ కెమెరాల పై అవగాహన కల్పించి, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, అలాగే సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాల్లు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ చంద్ర శేఖర్ , ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు





నాగర్ కర్నూల్, డిసెంబర్ 27ప్రజా జ్యోతి

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి తీవ్ర అస్వస్థకు గురై ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ చేసిన దేశానికి చేసిన సేవలు,పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన ఉపాధి హామీ పథకం నేటికీ అమల్లో ఉందని ఇంకా,దేశ ఆర్థిక మంత్రిగా ఆర్థిక వ్యవస్థ ను మొదటి స్థానంలో నిలిపేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.అదేవిధంగా మన దేశం ఇతర దేశాలకు పోటీపడే విధంగా ఆర్థిక సంస్కరణలు రూపొందించి తమ దైన ముద్ర వేశారని కొనియాడారు.ప్రధాన మంత్రి గా తెలంగాణ రాష్ట్రంలో ఆయన పోషించిన పాత్ర తెలంగాణ ప్రజలు మర్చిపోలేరని మన్మోహన్ సింగ్ జీవితం నేటి తరాలకు ఆదర్శనీయమని అన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులను సందర్శించిన జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి





నాగర్ కర్నూల్, డిసెంబర్ 27 ప్రజాజ్యోతి

జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర హాస్పిటల్,గాయత్రి హాస్పిటల్ ను శుక్రవారం జిల్లా వైద్యాధికారి కెవి. స్వరాజ్యలక్ష్మి సందర్శించారు.ఈనెల 25న జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో తెలకపల్లి మండలం ఆలేరు గ్రామానికి చెందిన గర్భవతి రాములమ్మ మృతి చెందడంతో మృతికి గల కారణాలను తెలుసుకున్నారు.చనిపోయిన గర్భవతి రాములమ్మ ప్రవేట్ ఆసుపత్రికి వచ్చిన సమయం,ఆరోగ్యస్థాయి,చేసిన పరీక్షలు,చికిత్స ముందల వివరాలు నమోదు చేసి రికార్డులను తనకి చేశారు.అనంతరం ప్రైవేట్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సేవలు,చికిత్సలు,ఫీజులు ల్యాబ్ పరీక్షలు,రోగుల రికార్డులను,వార్డుల పరిశుభ్రతను పరిశీలించారు.గర్భవతి రాములమ్మకు చికిత్సలు అందించిన ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసులు ఇచ్చారు.

## ఇద్దరు పసి పిల్లలను వదిలి తల్లి అదృశ్యం

-పక్కలో నిద్రిస్తున్న పసి పాపలను వదిలి తల్లి పరార్

జడ్చర్ల డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)



నియోజకవర్గంలోని నవాబుపేట మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన ఈసూరి అనిత అలియాస్ దీపిక అనే వివాహిత యువతి తనతో పాటు తన పక్కలో నిద్రిస్తున్న తన తొమ్మిది నెలల పసిపాప,17 నెలల బాబులను ఇంట్లో వదిలివేసి ఇంట్లో ఉన్న తన అత్తమ్మకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గురువారం రాత్రి ఇంటి నుండి అదృశ్యమైంది. మూడు సంవత్సరాల క్రితం ఆమె వయసుకు రెట్టింపు వయస్సు గల రుద్రారం గ్రామానికి చెందిన ఈసూరి సత్యనారాయణతో వివాహం జరిగింది. వారి సంసార జీవనం కారణంగా వారికి వెంటవెంటనే ఇద్దరు సంతానం కలిగారు. ఈనెల 25వ తేది సత్యనారాయణ శబరిమలైకి వెళ్ళగా 26వ తేది రాత్రి తన ఇద్దరు చిన్నారులను నిద్ర పుచ్చిన అనిత వారు గాడ నిద్రలో ఉండగా ఇంట్లో నిద్రిస్తున్న తన అత్త వెంకటమ్మకు చెప్పా పెట్టకుండా ఇంటి నుండి వెళ్లిపోయింది. నిద్ర నుండి మేల్కొన్న చిన్నారులు ఏకబిగీనా గుక్క పెట్టి ఏడుస్తుండడంతో నిద్ర నుండి మేల్కొని తల్లి పక్కలో లేకుండా చిన్నారులు ఒంటరిగా ఉండడాన్ని గమనించిన చిన్నారుల నాయనమ్మ వెంకటమ్మ కనిపించకుండా పోయిన అనిత కోసం చుట్టుపక్కల ఎంతగా వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో సత్యనారాయణకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు.తల్లి ద్వారా సమాచారాన్ని అందుకున్న అదృశ్యమైన యువతి భర్త సత్యనారాయణ శబరిమలై నుండి హుటాహుటీన తిరుగు ప్రయాణమై ఇంటికి తిరిగి చేరుకుని ఆమె గురించి తెలిసిన వారందరి దగ్గర వాకబు చేసినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతి భర్త సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

## ఉమ్మడి జిల్లా విజయ డైరీ అధ్యక్షుడిగా సింగిరెడ్డి రవీందర్ రెడ్డి ఎన్నిక



-ఉమ్మడి జిల్లా పాడి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా రవీందర్ రెడ్డి

జడ్చర్ల డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా విజయ డైరీ అధ్యక్షుడిగా మిడ్జిల్ బి ఎం సి యు అధ్యక్షులు సింగిరెడ్డి రవీందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మహబూబ్ నగర్ లోని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహాకార సమాఖ్య లిమిటెడ్ విజయ డైయిరీ. డి ఆర్ డి ఎల్ భవనంలో సమావేశం హాలులో మహబూబ్ నగర్ పాల పరిధి లోని మహబూబ్ నగర్, నారాయణ పేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, పరిధిలోని ఎం సి సి , బి ఎం సి యు, ఎంపీసీఎస్ అధ్యక్షులు, సమావేశమై నూతన జిల్లా అధ్యక్షుడిని జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు : సింగిరెడ్డి రవీందర్ రెడ్డి బి ఎం సి యు మిడ్జిల్ ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ఎం సి సి వనపర్తి జిల్లా కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి ఎ ఎం సి సి మహబూబ్ నగర్ జిల్లా కోశాధికారి రామలింగారెడ్డి బి ఎం సి యు పెద్ద అదిరాల జిల్లా సహాయ కార్యదర్శి సువర్ణ జడ్చెర్ల జిల్లా కమిటీ సభ్యులు వెంకటయ్య ఎంపీసీఎస్



మసిగుండ్లపల్లి జిల్లా కమిటీ సభ్యులు :S వెంకట్ రెడ్డి మున్ననూర్ ఎంపీసీఎస్ సత్యనారాయణ ఎంపీసీఎస్ వల్లభురావుపల్లి లనుఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఉమ్మడి జిల్లా బి ఎం సి యు ,ఎం సి సి, ఎంపీసీఎస్, అధ్యక్షులు తనను ఉమ్మడి జిల్లా విజయ డైరీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు తనపై ఉంచిన నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా ఉమ్మడి జిల్లా పాడి రైతుల సమస్యల పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తానని బాధ్యతో జిల్లా పాడి రైతుల సమస్యలు, అలాగే పాడి రైతులకు విజయ డైరీ నుండి, ప్రభుత్వము నుండి మెరుగైన సేవలు అందే విదంగా నావంతు కృషి చేస్తానని అన్నారు. అతి త్వరలోనే జిల్లా కార్యవర్గంతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను కలిసి జిల్లాలోని పాడి రైతుల సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా ఉమ్మడి జిల్లా విజయ డైరీ అధ్యక్షుడిగా ఎన్నికైన సింగిరెడ్డి రవీందర్ రెడ్డి తెలిపారు.

## ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు డాక్టర్ మన్మోహన్ సింగ్

-బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాళ్ల నిరంజన్

నాగర్ కర్నూల్, డిసెంబర్ 27 ప్రజా జ్యోతి



ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాళ్ళ నిరంజన్ అన్నారు.జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ కూడలిలో శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మరణం వల్ల దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆర్బిఐ గవర్నర్గా,ఆర్థిక శాఖ మంత్రిగా,ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించాలని, పేదల కోసం ఎన్నో సంక్షేమపథకాలు అమలు చేశారని, ఆర్థిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు చేసి దేశం అభివృద్ధి పథంలో నడవడానికి పునాదులు వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో పొలిటికల్ జేఏసీ అధ్యక్షుడు దన్నోజు అరవింద్ జారి, బీజేవైఎం జిల్లాఅధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, మల్లేష్, శివ, సుధాకర్ గౌడ్,గంగోజి,చైతన్య, మహేష్, గోపి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ మంద జగన్నాథంని పరామర్శించిన సంకాపురం రాముడు



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 27:

నాగర్ కర్నూల్ పార్లమెంట్ మాజీ ఎంపీ మంద జగనాథం తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించడం జరిగింది.మరియు అక్కడున్నటువంటి డాక్టర్లను ఆయన ఆరోగ్య పరిస్థితి ఏవిధంగా ఉంది అని తెలుసుకోవడం జరిగింది.అనంతరం వారి కుమారుడు మంద శ్రీనాథ్ ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

## తెలంగాణ నుండి కసర్ణాటక రాష్టానికి తరలిస్తున్న ఇసుక టిప్పర్

(ప్రజా జ్యోతి) ప్రతినిధి డిసెంబర్ 27



జోరుగా కొనసాగుతుంది. కృష్ణ నదిలో నుండి ఒక వైపు అధికారులు అక్రమ రవాణాకు అడ్డకట్టు వేసే ప్రయత్నంలో భాగంగా అన్ని రకాల అనుమతును రద్దుచేసి ఇసుక తరలింపును నిలిపి వేశారు. మండలంలోని కొందరు ఇదే అదునుగా చేసుకొని ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.కృష్ణా మండల్ పరిధిలోని గుడేబల్లుర్ నుండి టైరోడ్డు వైపు వస్తున్న టిప్పర్ పోలీసులు అడ్డుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని టిప్పర్ ను సీజ్ చేసి డ్రైవర్ భీమన్న (28) కర్ణాటకలోని గుల్బర్గా, ఓనర్ ఆనంద్ చౌహాన్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీదు తెలిపారు..

# నూతన జిల్లా కోర్టును పూటాన్ పల్లి స్టేజ్ సమీపంలో నిర్మించాలి







-విద్యార్థి సంఘం వారు డిమాండ్

గద్వాల్( ప్రజా జ్యోతి) డిసెంబర్ 27:

గద్వాల మండలం.గద్వాల నుండి కర్నూల్ కి వెళ్లే రహదారి కి పుటాన్ పల్లి స్టేజ్ సమీపంలో ఉన్నటువంటి స్థలంలో గద్వాల జిల్లా కోర్టునునిర్మించాలి.విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు మరియు వారు మాట్లాడుతూ..ప్రభుత్వ స్థలాలను కాపాడుతం

గద్వాల అభివృద్ధికి సహకరిస్తాం.గద్వాల జిల్లాలోని గద్వాల అలంపూర్ ప్రాంతాలకు ఈస్థలం అనుకూలంగా ఉంటుంది.జాతీయ రహదారి దగ్గరగా ఉండడం వల్ల బయటి ప్రాంతాల నుండి వచ్చే వారికి అనుకూలంగా ఉండడం మరియు చేనేత పార్క్ ప్రతిపాదిత పోలీసు ట్రైనింగ్ సెంటర్,ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల వంటి పలుఅభివృద్ధి కార్యక్రమాలకు ఈస్థలం పక్కనేఉండడం భవిష్యత్తులో ప్రభుత్వ న్యాయ కళాశాల,ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసినా సరిపడినంత స్థలం అందుబాటులో ఉండడం గద్వాల జిల్లాలో ప్రధాన రహదారి పక్కన,పలు ప్రాంతాలకు రవాణా పరంగా అనుకూలంగా ప్రభుత్వస్థలం మరియు భవిష్యత్ విస్తరణ అవసరాలకు సరిపోయే ఏకైక ప్రభుత్వ స్థలం ఇదే పదవ బెటాలియన్ పోలీసు ఔట్ పోస్ట్ దగ్గరలో ఉండడం ఎన్నో ప్రయోజనాలు ఉండడం వల్లనే గత ప్రభుత్వంలో ఈస్థలాన్ని ఎంపిక చేశారు.అంతేకాకుండా ప్రస్తుతం ఈ స్థలానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలంలో మట్టి మాఫియా అక్రమం జరుగుతుండేది ఇక్కడ జిల్లా కోర్టును నిర్మిస్తే మట్టి మాఫియా కు అడ్డుపడుతుందని అందుకు ఇక్కడ జిల్లా కోర్టు నిర్మించకుండగా కొందరు నాయకులు లాయర్లను అడ్డుపెట్టుకొని దీక్ష చేసే విధంగా ఏర్పాటు చేసినారని మాట్లాడ జరిగింది మరియు కోర్టు నిర్మాణం జరిగితే కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమికి రక్షణ ఏర్పడి గద్వాల జిల్లాకి భవిష్యత్తులో అభివృద్ధికి తోడ్పడుతుందని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు హాలింపాష. టి.ఎన్.ఎస్.ఎఫ్.రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేర్ సుభాన్,యు.ఎస్.ఎఫ్.ఐ వామనపల్లి రంగస్వామి. ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్,బహుజన సేన జిల్లా అధ్యక్షుడు దానయ్య.ఐ.ఎఫ్. టు.యు.జిల్లా సహాయ కార్యదర్శి గంజిపేట కోళ్ల అంజి తదితరులు పాలుగోన్నారు.

# దుబ్బాక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మూడు అరుదైన ఆపరేషన్లు

-మెడికల్ సూపరింటెండెట్ డాక్టర్ హేమరాజ్ సింగ్

దుబ్బాక, ప్రజా జ్యోతి



రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా దుబ్బాక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మూడు అరుదైనా ఆపరేషన్లు మెడికల్ సూపరింటెండెట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ ఆధ్వర్యం లో డాక్టర్స్ బృందం ఆపరేషన్ చేయడం జరిగింది అని అన్నారు గడ్డమిది బాలవ్వ గ్రామం లింగన్న పేట రాజన్న సిరిసిల్ల జిల్లా,గత రెండు సంవత్సరాల నుండి కడుపు నొప్పి తో బాధపడుతూ అనేక ఆసుపత్రులు తిరిగి దుబ్బాక ఆసుపత్రిలో ఆపరేషన్ చేస్తారని తెలుసుకొని ఆసుపత్రికి వచ్చి డాక్టర్ ను సంప్రదించగా ఆమెకు అన్ని వైద్య పరీక్షలు చేసిన తర్వాత కడుపులో పెద్ద ఓవరియన్ మాస్ గడ్డ ఉంది అని నిర్ధారించి 9కిలోల ఓవరియన్ మాస్ గడ్డను తొలగించారు మరొక్కరు పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన వెంకటవ్వ గత సంవత్సరం కడుపు నొప్పి తో బాధపడుతూ ఆసుపత్రికి వస్తే అన్ని పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేసి 4,5కిలోల ఓవరియన్ సిస్ట్ గడ్డను తొలగించారు గంబీర్ పూర్ గ్రామానికి చెందిన మౌనిక, వయసు 24 సంవత్సరాలు, 6నెలల నుండి కడుపు నొప్పితో బాధ పడుతూ దుబ్బాక ఆసుపత్రికి వస్తే అన్ని పరీక్షలు నిర్వహించి సర్వాయికల్ ఫైబ్రాయిడ్ గడ్డ ఉంది అని తొలగించారు ఆపరేషన్ చేసే గర్భసంచి కి అనుకోని ఉన్న సర్వాయికల్ ఫైబ్రాయిడ్ గడ్డ 10x5 గడ్డను మాత్రమే తొలగించామని తెలిపారు ఇలాంటి సమస్యలు ఉంటే మా దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రిని సంప్రదించగలరని కోరారు ముగ్గురు పేషెంట్స్ ఆరోగ్యాంగా ఉన్నారు అని తెలిపారు ఈ ఆపరేషన్ చేయడంలో ఆరోగ్య శ్రీ సిబ్బంది, నర్సులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన ఏర్పుల మహేష్

కొమురవెల్లి ప్రజాజ్యోతి:



భారత జాగృతి అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కొమురవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి శాలువతో సత్కరించి చిత్రపటం ప్రసాదం అందజేశారు. రానున్న బ్రహ్మోత్సవాలకు శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చి మొక్కులతో పాటు పట్నం చెల్లించాలని కోరారు.వారి వెంట గ్రేటర్ హైదరాబాద్ జాగృతి అధ్యక్షులు అనంతుల ప్రశాంత్,ముక్కు విరాట్ బాబు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



నాగర్ కర్నూల్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఇటివల మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి మర్రి జంగిరెడ్డి మరణించిన విషయం విధితమే తిమ్మాజిపేట మండలంలోని నేరెళ్ళపల్లి సొంత గ్రామంలో శుక్రవారం మాజీ జెడ్పిటిసి సభ్యులు కాళ్ల కృపానందం,కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు పాల్గొని మర్రి జంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ అదేవిధంగా కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ను పరామర్శించి సానుభూతి తెలియజేశారు.గత వారం రోజులుగా క్రిస్మస్ వేడుకలను ఉన్నందున రావడానికి వీలు కాలేదని దానం బాలరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ దేవరాజు,లక్ష్మయ్య, నాగ సాయిలు,తదితరులు ఉన్నారు.

# మాజీ ఎంపీ ని పరామర్శించిన సోమనాద్రి



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 27:

హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలోఅనారోగ్యంతో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూలు మాజీ ఎంపీ మందా జగన్నాథం ని.ఎర్రవల్లి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి పరామర్శించడం జరిగింది ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు మరియు మంద శ్రీనాథ కు ధైర్యం చెప్పడం జరిగింది.సోమనాద్రి వెంట షేక్ పల్లి నర్సిరెడ్డి. మరియు ఇతరులు ఉన్నారు.

# పాఠశాల వాహనాలను నిప్పటించి దగ్ధం చేయడం బాధాకరం



**అక్బర్ పేట,భూంపల్లి ప్రజా జ్యోతి**

అక్బర్ పేట భూంపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల గుర్తు తెలియని దుండగులు గోల్కొండ మోడల్ స్కూల్ వాహనాలను నిప్పంటించి దగ్ధం చేశారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,ట్రెస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి లు కలిసి శుక్రవారం రోజున స్కూల్ ప్రిన్సిపల్ రవిని పరామర్శించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, పాఠశాల సంబంధించిన వాహనాలను గుర్తు తెలియని దుండగులు నిప్పంటించి దగ్ధం చేయడం బాధాకరమన్నారు.దుండగులను పట్టుకొని ఎంతటివారైనా శిక్షించాలని పోలీసులకు ఆదేశించడం జరిగిందన్నారు. అధైర్య పడొద్దు తాము అంతా అండగా ఉన్నామని తమవంతు కృషి చేస్తామన్నారు.అనంతరం ట్రెస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలకు అండగా ట్రెస్మా ఉంటుందని దుండగులను శిక్షించేలా పోలీసులకు తెలిపడం జరిగిందని అన్నారు.ట్రెస్మా తరుపున పాఠశాలకు ఆర్థిక సహాయం రూ.105,000 ప్రకటించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో , జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి కుంట రాజు, ట్రెస్మా జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు



**రాయపోల్/ దౌల్తాబాద్, డిసెంబర్ 27 ప్రజా జ్యోతి:**

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం భారతదేశానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ కర్ణాల శ్రీనివాస్ రావు లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ శివాజీ చౌరస్తాలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ దివాలా దశలో ఉన్నప్పుడు ఆర్థిక మంత్రిగా దేశంలో తిరుగులేని ఆర్థిక సంస్కరణల కార్యక్రమాలను బాటలు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి కనకయ్య, నాయకులు స్వామి, మల్లారెడ్డి, నందం, సంపత్ రెడ్డి, రాజు, నర్సింలు, సాయిలు తదితరులు పాల్గొన్నారు

# భూమి లేని ఉపాధి హామీ,రైతు కూలీల కు ఏడాదికి 12 వేల రూపాయలివ్వాలి






**-ఉపాధిహామీ,వ్యవసాయ కూలీల అభిప్రాయాలు సేకరించి**

**-రాష్ట్ర ప్రభుత్వానికి డిబిఎఫ్ బహిరంగ లేఖ**

**-దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

**-దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**

**రాయపోల్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి**

భూమిలేని ఉపాధి హామీ,రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయాల ఆర్థిక సహాయం అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టి విధివిధానాలను రూపొందించి అమలు చేయాలని కోరుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి రైతుకూలీల సమక్షంలో శుక్రవారం గజ్వేల్ నుండి బహిరంగ లేఖ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామిలో బాగంగా ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్ లో భూమి లేని ఉపాధి హామి రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజెస్తామని హామి ఇచ్చారు.మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన కూలీల ఆర్థిక సహాయానికి దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్ర బడ్జెట్ లో 1200 కొట్లను సైతం కేటాయించారు.ఇటీవల డిప్యూటీ సియం బట్టి విక్రమార్క,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కూలీల ఆర్థిక సహాయ పథకాన్ని డిసెంబరు 28 నుండి అమలు చెస్తామని వేర్వేరు గా ప్రకటించారు. ఈ ఫథకం అమలు కు నేటికి మార్గదర్శకాలను విడుదల చేయలేదు.కాని పత్రికలలో వివిధ కథనాల ప్రకారం భూమి లేని వారికి,ఉపాధి హామిలో వంద రోజులు పూర్తి చెసిన కూలీలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తున్నది ప్రచారం జరుగుతుంది.కాని గత పదేళ్ళుగా బిజెపి అధ్వర్యంలో ని కేంద్ర ప్రభుత్వం నిధులను తగ్గించడం,ఆన్ లైన్ హాజరు ఎన్ఎంఎంఎస్ బెసెడ్ పెమెంట్ పేరుతో ఉపాధి పథకాన్ని ఎత్తివేయాడానికి చెస్తున్న కుట్రలో బాగంగా కూలీలకు సక్రమంగా పనులు కల్పించడం లేదుచెసిన పనికి సకాలంలో వేతనాలు అందడం లేదు.కనీస వేతనం చెల్లించకపొవడంతో ఉపాధి హామి కూలీలు ఉపాధి హామి పని పట్ల విముఖత చూపించాల్సిన పరిస్థితి కి నెట్టబడ్డారు.వందరోజుల పని లక్షాలాది కుటుంబాలకు అందలేదు. కేంద్ర ప్రభుత్వ ఎంజిఎన్ఆర్ఇజిఎస వెబ్ సైట్ ప్రకారమే 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేవలం 1,34,963 లక్షల కుటుంబాల కు,2024-25 ఆర్థిక సంవత్సరంలో కేవలం 30,380(26-12-2024 నాటికి) వేల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని దినాలు కల్పించారు.కనుక వందరోజుల ప్రతిపాదికన ఆర్థిక సహాయం అందజెస్తే లక్షలాది మంది కూలీలలు నష్టపొతారు. ఈ నేపథ్యంలో దళిత బహుజన ఫ్రంట్ నిర్దిష్ట ప్రతిపాదనలను మీ ముందు వుంచుతున్నామన్నారు. డిబిఎఫ్ ప్రతిపాదనలు

1). భూమిలేని మరియు ఒక ఎకరం లోపు భూమి వున్న కుటుంబాలకు ఈ పథకానికి ఎంపిక చేయాలి.

2). ఉపాధి హామి పథకం లో వంద రోజులు పూర్తి చెసిన వారికి పరిమితం చేయకుండా రాష్ట్రంలో 53 లక్షల ఉపాధి హామి జాబ్ కార్డులో పెర్లు వున్న 1.10 కోట్ల కూలీలకు అమలు చెయాలి.

3) విడతలో వారిగా కాకుండా ఒకెసారి 12 వేలు చెల్లించాలి.

4) పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఏడాదికి ఒకసారి 12 వేలు కాకుండా ప్రతి నెల 3 వేల రూపాయలు చెల్లించాలని కొరుతున్నాం.

5) పట్టణ,మహిళ గృహ తదితర అసంఘటిత కార్మికుల కు ఈ పథకాన్ని వర్తింప చేయాలి.

6) గ్రామిణ ఉపాధి హమి కూలీలకు రైతుభీమా లాగా కూలీ భీమా పథకాన్ని అమలు చేయాలి.

7) ఒంటరి స్త్రీలకు,వికలాంగులకు ప్రధాన్యతనివ్వాలి

ఈ కార్యక్రమంలో డబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,రైతు కూలీలు,వడ్డారం నర్సమ్మ,వడ్డారం సత్తవ్వ బాగయ్య,మల్లయ్య,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

గత ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని అలాగే కొనసాగించి విద్యార్థుల కు తీవ్ర అన్యాయం చేస్తుందని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సామాజిక అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం నేడు పాలకుల స్వార్థపూరిత ఆలోచనల వల్ల ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టల్లు సమస్యల కుంపటిల మారాయన్నారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏబీవీపీ నాయకులతో కలిసి రాష్ట్ర కార్యదర్శి రాంబాబు మాట్లాడారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా... ఏబీవీపీ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ.... విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. సిద్దిపేట పట్టణంలో ఈనెల 23 24, 25వ తేదీలలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో మూడు తీర్మానాలు ఆమోదించామన్నారు. మహాసభల్లో ఆమోదించిన విద్యారంగ సమస్యల తీర్మానాలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. విద్యార్థి, నిరుద్యోగులు కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ను గద్దెనెక్కిస్తే కాంగ్రెస్ కూడా అదే బాటలో పరిపాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల్లో విద్య కు 14 శాతం నిధులు కేటాయిస్తే, తెలంగాణలో విద్య కు 7 శాతం నిధులు కేటాయించడం సరికాదన్నారు. గురుకులల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో చనిపోతున్నా ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. 144 సెక్షన్ విధించి, హైదరాబాద్ లో విద్యార్థులు గుమి కూడకుండా చేస్తున్నారని, ప్రయివేటు యూనివర్సిటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు. ఏబీవీపీ నినాదం ఇస్తే ఆచరిస్తోందని, ఎక్కడ విద్యార్థులకు సమస్యలు తలెత్తినా, అక్కడ ఏబీవీపీ పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు అన్ని వర్గాల ప్రజలకు ఏబీవీపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వివేక్ వర్ధన్, జిల్లా కన్వీనర్ ఆదిత్య, నగర కార్యదర్శి పరశురాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణిందర్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ సరుకులు పక్కదారి!

- దోమ మండలం గుండాల గ్రామంలో అంగన్వాడీ టీచర్ నిర్వాకం
- బాలింతల పాల ప్యాకెట్లను తన నివాసానికి
- గతంలో కూడా ఆయా తో కలసి సరుకులు మాయం
- అంగన్వాడీ టీచర్ పై ఆరోపణలు

**పరిగి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

అంగన్వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణిలు, చిన్నారులకు అందించే సరుకులు పక్కదారి పడుతున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అంగన్వాడీ సెంటర్ నుంచి వివిధ రకాల సరులను బాలింతలు, గర్భిణిలు, చిన్నారులకు అందించాలని ఆదేశిలిస్తే కొందరు అంగన్వాడీ టీచర్లు, ఆయలతో కుమ్మకై సరుకులను సెంటర్ నుంచి పక్కదారి మళ్లిస్తున్నారు. ఈ సంఘటన శుక్రవారం వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని గుండాల అంగన్వాడీ సెంటర్లో వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ ఓ చిన్నారుడితో అంగన్వాడీ సెంటర్ నుంచి బాలింతలకు 'అందించాల్సిన పాల ప్యాకెట్లను అక్రమంగా తన నివాసానికి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేసింది. అట్టి చిన్నారుడిని గ్రామస్తులు నిలదీయగా సరుకులను ఆయ తీసుకురమ్మందని సమాధానం చెప్పుకొచ్చాడు. గతంలో కూడా అంగన్వాడీ సరుకులను ఆయతో కలసి టీచర్ మాయం చేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



మరో పక్క అంగన్వాడీ సెంటర్లో దించుకోవాల్సిన సరుకులను టీచర్ తన ఇంట్లో దించుకుంటుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి టీచర్ చేస్తున్న నిర్వాహకంపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి తిరు అభరణాల ఊరేగింపు





- అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగిన జడ్చర్ల పురవీధులు

**జడ్చర్ల డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

కేరళ రాష్ట్రంలోని శబరిమల అయ్యప్ప పుణ్యక్షేత్రంలో మకర సంక్రాంతి పర్వదినం రోజున నిర్వహించే మకరవిళ్ళకు ఉత్సవాల మాదిరిగానే శుక్రవారం జడ్చర్ల అయ్యప్ప స్వామి తిరు ఆభరణాలు ఊరేగింపు వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు జడ్చర్ల అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు ముందుగా అయ్యప్ప స్వామి కమిటీ ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు పడిపూజ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వహించిన లక్కీ డ్రా లో పట్టణానికి చెందిన అనుపరుగు స్వామికి ఆభరణాల ఊరేగింపు దివ్యభాగ్యం దక్కింది ఈ సందర్భంగా మహా పడిపూజ సందర్భంగా తెల్లవారుజామునందే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఐదు గంటలకు గందిపతి హెూమం ఎనిమిది గంటలకు ఆభరణాలకు ప్రత్యేక పూజలు 9 గంటలకు ఊరేగింపు మధ్యాహ్నం ఒకటి గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం స్వామివారి మహా పడిపూజ నిర్వహించారు ఆభరణాల ఊరేగింపు జడ్చర్ల పట్టణంలోని పురవీధుల మీదుగా కల్వకుర్తి రోడ్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయం వరకు కొనసాగింది ఇందులో మహిళల కోలాటం అయ్యప్ప దీక్ష దీక్షదారుల శరణు ఘోష చూపులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఆభరణాలు ఊరేగింపు అనంతరం స్వామివారికి విశేష పూజలు నిర్వహించి స్వర్ణభరణాలు అలంకరించారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు ఆలయ అభివృద్ధికి తన తోడ్పాటును అందిస్తానన్నారు ఊరేగింపులో జడ్చర్ల మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత వైస్ చైర్ పర్సన్ సారిక రామ్మోహన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు బాదేపల్లి రంజిత్ బాబు గురుస్వాములు జగదీశ్వర్ రెడ్డి దాచేపల్లి చంద్రయ్య మనీ గురుస్వామి వెంగమాంబ శ్రీను కోట్ల ప్రశాంత్ రెడ్డి బోరవెల్లి సాయి రామకృష్ణుడు దేవా కిట్టు నరసింహ రాజశేఖర్ గౌడ్ భరత్ శివ స్వామి పాటు పట్టణంలోని అయ్యప్ప స్వాములు అయ్యప్ప భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

నియోజకవర్గంలో మిడ్జిల్ మండల సమీపంలోని శుక్రవారం రోజు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మానవత్వాన్ని చాటారు. మిడ్జిల్ మండల కేంద్రం నుండి జడ్చర్ల వెళుతున్న ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడికి ఫీడ్స్ రావడంతో ఆర్టీసీ బస్సు నిలిపారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆపిన బస్సును గమనించిన రోడ్డుపై జడ్చర్ల కు వెళ్తుండగా జనాలను చూసి తన కారును నిలిపి బస్సులోకి వెళ్లి చూడగా వ్యక్తి ఫీట్స్ తో ఇబ్బంది పడుతున్నాడు.ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే పోలీస్ వాహనంలో జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మానవత్వం చాటిన ఎమ్మెల్యేకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేత



**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల మండలం చిట్యాల గ్రామానికి చెందిన కొడారి రాజమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందింది.విషయం తెలుసుకున్న జనగామ డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి 5000వేల రూపాయల ఆర్థిక పంపించారు .కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి సమక్షంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందిగ రాకేష్ కృష్ణన్ యువజన కాంగ్రెస్ జనగామ నియోజకవర్గం అధ్యక్షులు కర్నా సంతోష్ రెడ్డి భాదిత కుటుంబానికి శుక్రవారం అందజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు జింకలా మోహన్ మెడిచెల్మి రాకేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడకపల్లి ఆశయ్య జెడల ఎల్లయ్య బందిగ దీపక్ తదితరులు పాల్గొన్నారు

# భారతదేశ మాజీ ప్రధాని, మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపోల్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి**

భారత దేశ మాజీ ప్రధాని, ఆర్థిక వేత డాక్టర్ మన్మోహన్ సింగ్ కు రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ ఆద్వర్యంలో రాయపోల్ మండల కేంద్రంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాయపోల్ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలాపురం కనకయ్య మాట్లాడుతూ భారతదేశనికి కాంగ్రెస్ పార్టీకి ఆయన మరణం తీరని లోటని, దేశ చరిత్రలో దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒకటిగా నిలపెట్టిన నాయకుడు అన్నారు.ఆనాడు ఇందిరా గాంధీ ప్రధాని హయంలో ఆర్బీఐ గవర్నర్ గా ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించిన నాయకులు అన్నారు. 2004 నుండి 2014 వరకు మన దేశానికి ప్రధాన మంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ పనిచేశారని తెలిపారు. వారి హయాంలో విద్య హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ చట్టం అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతగా ఎనలేని సేవలు అందించిన మహా నాయకులు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. వారి సిద్ధాంతాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టరెడ్డి, యువజన నాయకులు దుర్గ ప్రసాద్, లక్ష్మారెడ్డి, రామారం గోపాల్, ఇంద్రకరణ్, కరుణాకర్,ప్రశాంత్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.